UNIVERSAL LIBRARY
OU_206222
UNIVERSAL LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 425/P22B Accession No. G.T. 270

Author పరవస్తు చిన్నయసూరి

Title (బాలవ్యాకరణము) 1917

This book should be returned on or before the date last marked below.

శ్రీః

శ్రీ హయగ్రీవాయ నమః.

# బాలవ్యాకరణము.

శ్రీ పరవస్తు. చిన్నయసూరి ప్రణీతము.

చెన్నపురి.

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటిత

191'

All Right

PRINTED AT

V. RAMASWAMY SASTRULU & SONS

THE ADI SARASWATI NILAYA PRESS,

69, Malayaperumall Street, Madras.—1917

కుఱు చిఱు కడు నడు నిడు శబ్దముల ఱడలకచ్చు పరంబగునపుడు ద్విరుక్తటకారంబగు. ౧౨

| | | | | |
|---|---|---|---|---|
| కుఱు | .... | ఉసురు | .... | కుట్టుసురు. |
| చిఱు | .... | ఎలుక | .... | చిట్టెలుక |
| కడు | .... | ఎదురు | .... | కట్టెదురు. |
| నడు | .... | ఇల్లు | .... | నట్టిల్లు. |
| నిడు | .... | ఊరుపు | .... | నిట్టూరుపు. |

ప్రథమమీఁది పరుషములకు గసడదవలు బహుళముగానగు ౧౩.

| | | | | |
|---|---|---|---|---|
| వాఁడు | .... | కొట్టె | .... | వాఁడు గొట్టె<br>వాఁడుకొట్టె |
| అప్పుడు | .... | చనియె | .... | అప్పుడు సనియె<br>అప్పుడు చనియె. |
| నీవు | .... | టక్కరివి | .... | నీవు డక్కరివి<br>నీవు టక్కరివి. |
| మీరు | .... | తెండు | .... | మీరు దెం[illegible]<br>మీరు [illegible] |
| వారు | .... | పోరు | .... | వా[illegible] |

అన్ని, చెప్పు, దెప్పు [illegible] శబ్దములు [illegible]
శాసనములు యదా అదా యని గ్రహింపనగు
నది. ఈ కార్యము [illegible] గ్రహింపను
బడియెడి.

| | | |
|---|---|---|
| రాగు | .... | కదా |
| [illegible] | .... | పోదును |

తెనుఁగులమీఁది [illegible] పరుషములు

| | | |
|---|---|---|
| వాఁడు | .... | కంనారు |

| | | | | |
|---|---|---|---|---|
| వీఁడు | .... | చక్రపాణి | .... | వీఁడు చక్రపాణి. |
| ఆయది | .... | టంకృతి | .... | ఆయది టంకృతి. |
| అది | .... | తథ్యము | .... | అది తథ్యము. |
| ఇది | .... | పథ్యము | .... | ఇదిపథ్యము |

ద్వంద్వంబునం బదంబుపయి పరుషములకు గసడదవలగు. ౧౫

| | | | | |
|---|---|---|---|---|
| కూర | .... | కాయ | .... | కూర గాయలు |
| కాలు | .... | చేయి | .... | కాలు సేతులు. |
| టక్కు | .... | టెక్కు | .... | టక్కు డెక్కులు |
| తల్లి | .... | తండ్రి | .... | తల్లిదండ్రులు. |
| ఊరు | .... | పల్లె | .... | ఊరు పల్లెలు |

ద్రుతప్రకృతికము మీఁది పరుషములకు సరళములగు ౧౬.

| | | | | |
|---|---|---|---|---|
| పూచెను | .... | కలువలు | .... | పూచెనుగలువలు |
| తోఁచెను | .... | చుక్కలు | .... | తోఁచెను జుక్కలు |
| చేసెను | .... | టక్కులు | .... | చేసెను డక్కులు. |
| | .... | తమములు | .... | నెగడెను దమములు. |
| | .... | పద్మము | .... | మొగిడెను బద్మము |

ఆదేశసరళమునకు ముందున్న ద్రుతమునకు బిందుసంశ్లేషములు విభాష నగు ౧౭.

— వీనికి ద్రుతము హల్లులఁ గూడికొనుట

| | |
|---|---|
| .... | పూచెంగలువలు<br>పూచెఁగలువలు<br>పూచెన్గలువలు. |
| .... | తోఁచెంజుక్కలు<br>తోఁచెఁజుక్కలు<br>తోఁచెన్జుక్కలు. |
| .... | చేసెండక్కులు<br>చేసెఁడక్కులు<br>చేసెన్డక్కులు. |

| | |
|---|---|
| నెగడెనునమములు | నెగడెంనమములు<br>నెగడెఁదనములు<br>నెగడెన్నమములు. |
| మొగిడెనుబ్రహ్మము | మొగిడెంబ్రహ్మము<br>మొగిడెఁబ్రహ్మము<br>మొగిడెన్బ్రహ్మము. |

పక్షంబున స్వత్వంబగు, స్వత్వంబనఁగా ద్రుతంబునకుఁ బ్రకృతి భావము.

ద్రుతంబునకు సంశ్లిష్టంబులు పరంబు లగునపుడు లోపసంశ్లేషంబులు విభాషనగు. ౧౮.

| | | | |
|---|---|---|---|
| వచ్చెను | గోవులు | ... | వచ్చెగోవులు<br>వచ్చెన్గోవులు<br>వచ్చెనుగోవులు. |
| మెఱసెను | ఖడ్గము | .. | మెఱసెఖడ్గము<br>మెఱసెన్ఖడ్గము<br>మెఱసెనుఖడ్గము |

వర్గయుక్తవర్ణములు పరములగునపుడు ఒకానొకచో ద్రుతమునకుఁ బూర్ణబిందువును గానంబడియెడి. ౧౯. *

| | | | | |
|---|---|---|---|---|
| వచ్చెను | ... | ధాత్రీపతి | .. | వచ్చెంధాత్రీపతి. |
| పాడెను | .. | గంధర్వుఁడు | .. | పాడెంగంధర్వుఁడు. |
| కన్ | ... | దోయి | .. | కందోయి. |

అవసానంబునందు ద్రుతస్వరంబునకేని ద్రుతంబునకేని లోపంబు బహుళంబుగానగు. ౨౦. *

వాఁడువచ్చెన్-వాఁడువచ్చె-వాఁడువచ్చెను ఈలోపంబుపద్యాంతములయందు గణానుసారంబుగ వ్యవస్థితంబయియుండు. గుర్వవసాయియగుపద్యంబు తుదను స్వత్వంబు వచ్చు. అతిశయముగ బుద్ధిమంతుఁడగు బుధ సేవన్.

క్త్వార్థయెడల ద్రుతంబుమీఁద ఙకారంబు గానంబడియెడి. ౨౧. *

అదియునున్నాఁడ-దివంబునుంబోలె.

అఁట యొక చోఁట శబ్దములందప్పనుడి తొలిహ్రస్వంబుమీఁద ఖండ
బిందువును ద్రుతంబునకు లోపంబును లేవు. ౨౨.

ముంగొంగు - క్రొంబసిఁడి - కన్దోయి.

తాను నేను పదంబుల ద్రుతంబునకు సంశ్లేషంబు లేదు. ౨౩. x

తాను .... చదివె .... { తాఁ జదివె / తాను జదివె

తాను .... వినె .... { తా వినె / తాను వినె.

దీర్ఘంబుమీఁదిది గాన దీనికి నెఱసున్న లేదు.

సమాసంబునయందు ద్రుతంబునకు లోపంబగు. ౨౪. *

ఎల్లయర్థములు - ఎల్లకాలములు; సర్వార్థకంబయిన యెల్ల
శబ్దంబు ద్రుతాంతంబయిన యవ్యయంబు దీనికి సమాసంబున విశేష్యం
బునకు ముందు ప్రయోగంబు లేదు

సమాసంబుల నుకారాంతంబులగు స్త్రీసమంబులకుం బుంపులకుం బహువచన
శబ్దంబులకుఁ బరంబులగు పరుషంబులకు నుగాగమంబగు. ౨౫. *

ఇచటం బరుషంబులు పరంబులగుటం జేసి ద్రుతంబునకు బిందు
సంశ్లేషంబులచే మూఁడు రూపంబులు సరళంబులు పరంబులగునప్పుడు
లోప సంశ్లేష పూర్ణబిందువులచే మూఁడురూపములు విధానసామర్థ్య
మువలన దీనికి లోపము లేదు వక్ష్యమాణవిధిచే స్వస్వరము లేదు

చిగురు .... కయిదువు .... { చిగురుంగయిదువు / చిగురుఁగయిదువు / చిగురున్గయిదువు

తళుకు .... గజ్జెలు .... { తళుకుగజ్జెలు / తళుకున్గజ్జెలు / తళుకుంగజ్జెలు.

సింగపు .... కొదమ .... { సింగపుంగొదమ / సింగపుఁగొదమ / సింగపున్గొదమ

ఉన్నతంపు .... గోపుగు .... { ఉన్నతంపుగోపుగు / ఉన్నతంపు గ్గోపుగు / ఉన్నతంపుంగోపుగు.

నలుగఁగాడుపు వియోగమంబు పేవంత్రు ఈయోగమం బొకా నొకచోట స్థిరంబు పరంబగుచోఁ గానంబడియెడి- గలువపువ్వులు.

సమాసంబులందు ద్రుతంబునకు స్వర్ణంబు గుడు ౨౬. *

తెల[illegible] మొదలగు సమాసంబుల ద్రుతమునకు లోపమగును ౨౭ *

తెలఁ(బ్రా)లు - ఒడిఁ(బ్రా)లు - నిడఁ(గొ)లు-ఊరఁబంది-ఊరఁబిచ్చి ని-తొలఁబ్బుట్టువు - ఒల్లఁగోలు - ఒంటబాటు-ఇత్యాదులు.

కర్మధారయంబులందు మొత్తుకచ్చునంబగునప్పుడు టుగాగమంబగు ౨౮ *

చిఱుత .... అమ్మ .... చిఱుతటమ్మ

నిగ్గు .... అస్త్రము .... నిగ్గుటస్త్రము

పసుపు .... ఉలుక .... పసుపుటులుక.

కర్మధారయంబునందుఁ బేర్వాదిశబ్దములకు అచ్చు పరంబగునప్పుడు టుగాగమంబు విభాష నగు ౨౯. *

పేద .... ఉరము .... { పేదటురము / పేదురము

చిగురు .... ఆకు .... { చిగురుటాకు / చిగురాకు

పొదరు .... ఇల్లు .... { పొదరుటిల్లు / పొదరిల్లు.

[illegible]ంబుల శబ్దము పరంబగునప్పుడు కర్మధారయంబునందు రుగాగమంబగు. ౩౦. *

పేద .... ఆలు .... పేదరాలు.

బాల .... ఆలు .... బాలరాలు.

-బీద-ముద్ద-బాలెంత-కొమ [illegible] అయినను [illegible]-గొడ్డు-[illegible]లు. ఇందు సవర్ణదీర్ఘంబునకు [illegible]శంబని యెఱుంగు [illegible]ముందు నున్న [illegible]రాం[illegible]ననిప్రయోగము.

7/

కర్మధారయంబునం దత్సమంబుల కాలుశబ్దము పరంబగునపుడు తత్వంబున కుత్వంబును రుగాగమంబు నగు. 31. *

ధీర .... ఆలు .... ధీరురాలు.
గుణవంత .... ఆలు .... గుణవంతురాలు.

ఇచట వృత్తియం దాలుశబ్దము స్త్రీమాత్రపరము.

కర్మధారయంబులందు మువర్ణకంబునకుం బుంపులగు. 32. *

సరసము .... మాట .... { సరసపుమాట / సరసంపుమాట.
విరసము .... వచనము .... { విరసపువచనము / విరసంపువచనము.

ఉదంతమగు తద్ధర్మార్థవిశేషణమునకు నచ్చుపరమగునపుడు నుగాగమంబగు. 33.

చేయు .... అతఁడు .... చేయునతఁడు.
చేసెడు .... అతఁడు .... చేసెడునతఁడు.

షష్ఠీసమాసమునం దుకారఋకారముల కచ్చు పరమగునపుడు నుగాగమంబగు. 34.

రాజుయొక్క .... ఆజ్ఞ .... రాజునాజ్ఞ
విధాతృయొక్క .... ఆనతి .... విధాతృనానతి

ఉదంతస్త్రీసమంబులకును బుంపులకు నుదంతగుణవాచకంబులకు దనంబు పరంబగునపుడు నుగాగమంబగు. 35.

సొగసు .... తనము .... { సొగసుందనము / సొగసుఁదనము / సొగసున్దనము
సరసపు .... తనము .... { సరసపుందనము / సరసపుఁదనము / సరసపున్దనము
తెల్ల .... తనము .... { తెల్లందనము / తెల్లఁదనము / తెల్లన్దనము.

సమాసంబున ప్రాఁతాదుల తొలియచ్చుమీఁదివర్ణంబులకెల్ల లోపంబు బహుళంబుగానగు ౩౬. *

| | | | | |
|---|---|---|---|---|
| ప్రాఁత | .... | ఇల్లు | .... | ప్రాయిల్లు<br>ప్రాఁతయిల్లు |
| లేఁత | .... | దూడ | .... | లేదూడ<br>లేఁతదూడ. |
| పూవు | .... | రెమ్మ | .... | పూరెమ్మ<br>పూవురెమ్మ |

లుప్తశేషంబునకుం బరుషములు పరములగునపుడు నుగాగమంబగు ౩౭.*

| | | | | |
|---|---|---|---|---|
| ప్రాఁత | .... | కెంపు | .... | ప్రాఁగెంపు |
| లేఁత | .... | కొమ్మ | .... | లేఁగొమ్మ. |
| పూవు | .... | తోఁట | .... | పూఁదోఁట. |
| మీఁదు | .... | కడ | .... | మీఁగడ |
| కెంపు | .... | తామర | .... | కెందామర. |
| చెన్ను | .... | తోవ | .... | చెందోవ. |

చెన్నుశబ్దము వ్యుత్పత్తిని శోణార్థకంబు, బహుళగ్రహణముచే మీఁదుప్రభృతులందు నిట లోపంబు నిత్యంబు వ్యవస్థితవిభాషచే నీద్రుతంబునకు సంశ్లేషంబు లేదు

క్రొత్తశబ్దమున కాద్యక్షరశేషంబునకుం గొన్నియెడల నుగాగమంబునుం గొన్నియెడల మీఁదిహల్లునకు ద్విత్వంబు నగు ౩౮. *

| | | | | |
|---|---|---|---|---|
| క్రొత్త | .... | చాయ | .... | క్రొంజాయ. |
| క్రొత్త | .... | చెమట | .... | క్రొంజెమట. |
| క్రొత్త | .... | పసిఁడి | .... | క్రొంబసిఁడి. |
| క్రొత్త | .... | కారు | .... | క్రొక్కారు. |
| క్రొత్త | .... | తావి | .... | క్రొత్తావి. |

పరుషేతరంబులు పరంబు లగునపుడు నుగాగమప్రాప్తి లేమిం జేసి వానికి ద్విత్వంబగు

| | | | | |
|---|---|---|---|---|
| క్రొత్త | .... | గండి | .... | క్రొగ్గండి. |

| | | | | |
|---|---|---|---|---|
| క్రొత్త | .... | నన | .... | క్రొన్నన. |
| క్రొత్త | .... | మావి | .... | క్రొమ్మావి. |

కెంధూళి కెంజడ లని ప్రయోగంబులు గానంబడియెడి. బహుళగ్రహణముచేతఁ గ్రొత్తకుండ లిత్యాదుల లోపంబు లేదు. క్రీఁగడుపు - క్రీఁగాలు - క్రీఁదొడ - ఇత్యాదులం గ్రిందుశబ్దమునకు లుప్తశేషంబునకు దీర్ఘంబు బహుళగ్రహణముచేత నని యెఱుఁగునది.

అన్యంబులకుసహితమిక్కార్యంబులు కొండొకచోఁగానంబడియెడి ౩౯.

ఒకానొకశబ్దంబున నొకానొకశబ్దము పరంబగునపుడు తొంటి యట్లు లోపనుగాగమంబులును గొండొకశబ్దమున కొకానొకశబ్దము పరంబగునపుడు లోపద్విత్వంబులును బ్రయోగంబులందుఁ జూపట్టెడు నని తాత్పర్యము.

| | | | | |
|---|---|---|---|---|
| పది | .... | తొమ్మిది | .... | పందొమ్మిది. |
| తొమ్మిది | .... | పది | .... | తొంబది. |
| వంక | .... | చెఱఁగు | .... | వంజెఱఁగు. |
| సగము | .... | కోరు | .... | సంగోరు. |
| నిండు | .... | వెఱ | .... | నివ్వెఱ. |
| నిండు | .... | వెఱఁగు | .... | నివ్వెఱఁగు. |
| నెఱ | .... | తఱి | .... | నెత్తఱి. |
| నెఱ | .... | నడుము | .... | నెన్నడుము. |
| నెఱ | .... | మది | .... | నెమ్మది. |
| నెఱ | .... | వడి | .... | నెవ్వడి. |

ఇత్యాదులు ప్రయోగంబులవలనం దెలియునది.

ఆమ్రేడితంబు పరంబగునపుడు కడాదులం దొలియచ్చుమీఁదివర్ణంబుల కెల్ల నసంతం బగుఁ ద్విరుక్తటకారం బగు. ౪౦. *

ఈ సూత్రంబునకు భృశార్థంబునందు ద్విరుక్తంబు విషయంబని యెఱుఁగునది.

| | | | | |
|---|---|---|---|---|
| కడ | .... | కడ | .... | కట్టకడ. |
| ఎదురు | .... | ఎదురు | .... | ఎట్టయెదురు. |

కడ-ఎదురు-కొన-చివర-తుద-తెన్ను-తెరువు-నడుము-పగలు-పిడుగు బయలు-మొదలు ఇత్యాదులు కడాదులు.

ఆమ్రేడితంబు పరంబగునపుడు విభక్తిలోపంబు బహుళంబుగా నగు. ౪౧. *

| | | | | |
|---|---|---|---|---|
| అప్పటికిన్ | .... | అప్పటికిన్ | .... | అప్పటప్పటికిన్<br>అప్పటి కప్పటికిన్. |
| అక్కడన్ | .... | అక్కడన్ | .... | అక్కడక్కడన్<br>అక్కడనక్కడన్. |
| ఇంటన్ | .... | ఇంటన్ | .... | ఇంటింటన్<br>ఇంట నింటన్. |
| ఊరన్ | ... | ఊరన్ | ... | ఊరూరన్<br>ఊర నూరన్. |

ఇంచుక నాఁడిత్యాదులందు బహుళగ్రహణముచేత నంతిమాక్షరలోపంబు నగు.

| | | | | |
|---|---|---|---|---|
| ఇంచుక | ... | ఇంచుక | .. | ఇంచించుక<br>ఇంచు కించుక. |
| నాఁడు | ... | నాఁడు | ... | నానాఁడు<br>నాఁడు నాఁడు. |

అందదుకు ప్రభృతులు యథాప్రయోగంబుగ గ్రాహ్యంబులు ౪౨. *

అందదుకు-ఇట్టింకులు-ఇల్లిగ్గులు-చెల్లచెదరు-చెల్లాచెదరు-తుత్తుమురు-తుత్తునియలు-మిఱుమిట్లు-ఇత్యాదు లెఱుంగునది.

చేత తోడ వలనల కిత్వంబు సమాసంబులం దగు. ౪౩. *

| | | | | |
|---|---|---|---|---|
| నీచేతన్ | ... | ప్రోపు | ... | నీచేతిప్రోపు. |
| నాతోడన్ | .. | చెలిమి | .. | నాతోడిచెలిమి. |
| నీవలనన్ | ... | భయము | .. | నీవలనిభయము. |

అంద్వాదుల కలిగాగమంబు సమాసంబునం దగు. ౪౪. *

| | | | | |
|---|---|---|---|---|
| నాయందున్ | ... | కరుణ | ... | నాయందలికరుణ. |

ఇందుఁ ... జనులు ... ఇందలిజనులు.
ఎందుఁ ... వారు ... ఎందలివారు.

ఎందు శబ్దమున కలిగాగమము కొందఱు లేదందురు.

అది యవి శబ్దంబులయత్తునకు వృత్తిని లోపంబు
బహుళంబుగ నగు. ౨౫. *

నా ... అది ... { నాది / నాయది

నా ... అవి ... { నావి / నాయవి.

ఉదంతములగు తద్ధర్మవిశేషణంబులకు మీఁద లోపంబు లేదనియు నిదంతంబులగు తద్ధర్మవిశేషణంబుల మీఁద నిత్యంబనియు బహుళగ్రహణముచే నెఱుంగునది.

వచ్చునది-వచ్చునవి వచ్చెడిది వచ్చెడివి.

పడ్వాదులు పరంబు లగునపుడు మువర్ణకంబునకు లోపపూర్ణబిందువులు
విభాషనగును. ౨౬. *

భయము .... పడె { భయపడె / భయంపడె / భయముపడె

సూత్రము ... పట్టె { సూత్రపట్టె / సూత్రంపట్టె / సూత్రముపట్టె

ఈ కార్యము కర్తృవాచి మువర్ణకమునకుఁ గలుగదు.

గజము పడియె-అశ్వము పడియె.

మధ్యమపురుషమువర్ణకంబునకు హాలనసాసంబులు పరంబు లగునపుడు
లోపము విభాషనగు. ౨౭. *

చూడుము .. నన్ను ... { చూడునన్ను / చూడుమునన్ను.

ఇటు చూడుము ... ... { ఇటు చూడు / ఇటు చూడుము.

చూడుమనియె-వినుమనియె ఇచ్చట నచ్చు పరంబయినది కాఁబట్టి లోపములేదు.

వ్యతిరేకమధ్యమమువర్ణకంబున కెల్లయెడల లోపంబు విభాషనగు. ౪౮.*

నమ్మకము ... ఇట ... { నమ్మ కిట
నమ్మకుమిట.

ఆమ్రేడితంబు పరం బగునపుడు మధ్యమముడుజ్జులకు లోపంబు విభాష నగు. ౪౯. *

ఉండుము ... ఉండుము ... { ఉండుండుము
ఉండుముండుము

కొట్టుఁడు ... కొట్టుఁడు .. { కొట్టు కొట్టుఁడు
కొట్టుఁడు కొట్టుఁడు.

విసర్గంబున కనుకరణంబున లోపంబగు ౫౦. *

వర్ధతాంశ్రీః ... అనియె .. వర్ధతాం శ్రీ యనియె.

అనుకృతిని నమశ్శబ్దముతుదియత్తున కోత్వము విభాషనగు ౫౧ *

తుభ్యంనమః ... అనె ... { తుభ్యంనమోయనె
తుభ్యంనమయనె

ఈకార్యము లాఁటిచో సహితము గనంబడియెడి. గతానుగతికో లోకో యటంచున్.

అనుకరణంబునం దుదిహల్లునకు ద్విర్వచనంబగు. ౫౨. *

కింతత్ ... అనియె .. కింతత్తనియె.

కస్త్వమ్ ... అనియె . కస్త్వమ్మనియె.

అనుకరణంబునం దహమాదులమకారంబునకు ద్విగుక్తివిభాషనగు ౫౩.

దాసోహమ్ ... అనె ... { దాసోహమ్మనె
దాసోహమనె

తత్కర్తవ్యమ్ ... అనె ... { తత్కర్తవ్యః
తత్కర్తవ్యః

ఉదంతనామంబున కనుకరణంబునందు వుగాగమంబగు. ౫౪

ఇయంధేనుః ... అనె .. ఇయంధేన

అనుకృతిని నిడుదకుం గుఱుచ యగునని యొకండు వలికె నది నిరాకరంబు. దుర్బలస్య బలం రాజా యన వినవే.

వాక్యావసానంబున సంధిలేమి దోషంబు గాదని యార్యులం(డ్రు).౫౫.*

సత్యము సర్వశ్రేయము - అదిలేనిచో సర్వధర్మములు వ్యర్థములు. ఇట్లు సంధివిరహంబు కావ్యంబులం బాదాంతమునంద చూపట్టెడు.

ఇది సంధిపరిచ్ఛేదము.

---

తత్సమపరిచ్ఛేదము.

డు - ము - వు - లు - ప్రథమ ౧ సువర్ణంబు ద్వితీయ. ౨. చేత తోడ-తృతీయ- ౩ కొఱకు-కయి-చతుర్థి-౪. వలన-కంటె-పట్టి పంచమి ౫. కు-యొక్క-లోపల-షష్ఠి-౬ అందు న-స సప్తమి-౭.

తృతీయాదులకు ను గాగమంబగు ౮

రామునిచేతను - రామునితోడను - రామునికొఱకును - రాముని వలనను - రామునికంటెను - రామునకును - రామునియందును.

కయి పట్టి యొక్కలకు నుగాగమంబు లేదు ౯. *

రామునికయి స్థానముఁబట్టి - రామునియొక్క

చేత తోడ లోపల వర్ణకంబుల ప్రథమాక్షరంబులు వైకల్పికంబుగ శేషించు. ౧౦. †

ప్రత్యయంబు వర్ణకం బని ప్రాచీనులు వ్యవహరింతురు.

రామునిచే - రామునితో - వనములలో.

డు ము వు ల లేకవచనంబులు. ౧౧.

ఏకత్వసంఖ్యను బోధించుప్రత్యయం బేకవచనంబు. రాముఁడు సోముఁడు-వనము - ధనము-ధేనువు-భానువు.

లువర్ణంబు బహువచనంబు. ౧౨.

బహుత్వసంఖ్యను బోధించుప్రత్యయంబు బహువచనంబు.

(రాము)లు - సోములు - వనములు - ధనములు - ధేనువులు - భానువుల

తక్కినవి యుభయయంబులు. ౧౩. *

మిగిలినప్రత్యయము లేకత్వ బహుత్వములకు బోధకములని యర్థము వనమును - వనములను - వనముచేతను - వనములచేతను-వనముతోడను - వనములతోడను.

ఓయామంత్రణంబునందగు. ౧౪. *

ఓయనుశబ్దము సంబోధనంబునం దగుననియర్థము ఇది సంబోధ్య వాచకంబునకు ముందే ప్రయోగింపంబడును ఓశబ్దంబుతో అంగియు సంబోధ్యవాచకంబు ప్రయోగింపవచ్చును ఓరాముఁడ - ఓరాములార-రాముఁడ - రాములార

ఓశబ్దంబునకుం బురుష నీచస్త్రీ పురుషామంత్రణంబులందు యి-సి - రి-వర్ణంబులు విభాష నంతాగమంబులగు. ౧౫. *

ఓయిరాముఁడ-ఓరాముఁడ-ఓసిదుష్టురాల-ఓదుష్టురాల - ఓరిదుష్టుఁడ-ఓదుష్టుఁడ.

ఓరి యోసి మైత్రియందుం గలవు ౧౬. *

ఓరిచిన్నికృష్ణ - ఓసిముద్దుబాల. ఓయి మొదలయినవానికి స్వతంత్ర ప్రయోగముం గలదు. సంగతియేయోయి - ఓసిపోవే- ఓరోరి యింకెందుఁబోవచ్చు - వీనికి దీర్ఘంబుంగలదు ఓయీ విప్రకులావతంస-ఓరీ దుష్టనిశాటులార - ఓసీ ననుఁ జెనకరాకు.

స్త్రీతిర్యగ్జడభిన్నంబులును వానివిశేషణంబులునుమహాత్తులనంబడు ౧౭.*

తిర్యక్కు లనఁగాఁ బశుపక్ష్యాదులు-జడము లనఁగానచేతనములు.

క్లీబంబులు మిత్రాదులు మహద్వాచకంబులు విభాషం బుంలింగతుల్యంబులగు ౧౮. *

మిత్రశరణ ప్రధాన పాత్రాదులుమిత్రాదులు జిత్తుబిందుపూర్వంబగు ౧౯

జకార మిత్తుగాఁ గలదానికి ముందు బిందువు వచ్చునని యర్థము. కార్యార్థము ప్రత్యయాదులందు నిబద్ధమయి ప్రయోగించునపుడు మానంబడు వర్ణ మిత్తునాఁబడు ; ఉదాహరణము మీఁద స్పష్టంబగు.

డుజ్వర్ణకంబునకుం బ్రకృతి యయినది డుమంతంబనంబడు. ౨౦. *

స్పష్టము.

పుంలింగంబయి మహద్వాచకం బయిననామంబు తుదియత్వంబున కుత్వంబగు. ౨౧. *

నామంబనఁగాఁ బ్రాతిపదికము :- డిద్ధ - రామ - భార్గవ - రాజపురుష - ఇట్టివి ప్రాతిపదికములు డిద్ధు-రాము-భార్గవు-రాజపురుషు.

పుంలింగమగు మహద్వాచకమునకు డుజ్జగు. ౨౨. *

ఇచ్చట డుజ్జనుదానియందు జకార మిత్తు గావున జిత్తు బిందుపూర్వం బగు ననుసూత్రముచేత డువర్ణమునకు ముందు సున్న వచ్చును పిమ్మట జకారము లోపించును. ఉ. డిద్ధుఁడు - డిద్ధుండు - రాముఁడు-రాముండు-భార్గవుఁడు-భార్గవుండు.

డుమంతంబునకు ద్వితీయాద్యేకవచనంబు పరం బగునపుడు నిగాగమంబు సర్వత్ర విభాష నగు. ౨౩. *

రామునిని - రాముని - రామునిచేతను రాముచేతను-రామునికిని - రామునకును. సర్వత్ర యనుట నగాగమబాధనార్థము.

అనుపంత మగు తెనుఁగుడుమంతమునకు నిగాగమము నిత్యముగా నగును. ౨౪. *

మగనిని-మగనిచేతను - మగనికిని. అనుపంతంబను పర్యుదాసముచేత తమ్మునిని-తమ్ముని-తమ్మునిచేతను-తమ్ముచేతను. అల్లునిని-అల్లుని-అల్లునిచేతను-అల్లుచేతను బల్లిదునిని - బల్లిదుని-బల్లిదునిచేతను - బల్లిదుచేతను. ఇత్యాదులందు నిగాగమంబు పాక్షికంబని యెఱుఁగునది.

డుమంతంబుమీఁది నువర్ణకంబు నుత్వంబున కిత్వంబగు ౨౫. *

నువర్ణంబుద్వితీయ యనుసూత్రముచేత రామును-అని ప్రాప్తింపఁగా నీసూత్రముచేత నువర్ణకోత్వమున కిత్వంబు సిద్ధించె. రాముని-భార్గవుని.

ఇకారంబుమీఁది కు-ను-వు-క్రియావిభక్తులయుత్వంబున కిత్వంబగు. ౨౬.

హారిని హారికిని-శ్రీని-శ్రీకిని-వారిని-వారికిని.

ఈధాతు యుష్మదర్థంబులమీఁదివాని యుత్వంబున కిత్వంబురాదు. ౨౭.

ఈరు-ఈవు-ఈను-ఈము; ఈకు-నీకు-మీకు.

కువర్ణకంబు పరంబగునపుడు కార ఋకారంబులకు నగాగమంబగు. ౨౭

రామునకును-విష్ణునకును-సవితృనకును-విధాతృనకును.

ఉకారఋకారంబుల కందువర్ణకము పరంబగునపుడు నుగాగమంబగు. ౨౮

రామునందును-విష్ణునందును-విధాతృనందును.

ఆగమము-వు వర్ణంబుల కందువర్ణకము పరంబగునపుడు నుగాగమంబు విభాషనగు. ౩౦. *

వనమునందును-వనమందును-ధేనువునందును-ధేనువందును.

బహుత్వంబున ద్వితీయాదివిభక్తులకు లడాగమంబగు. ౩౧. *

రాములను-రాములచేతను-విధాతృలను-విధాతృలచేతను.

సంబోధనంబునం దేకార్థంబయిన పదంబుతుదియుకారంబున కకారంబగు. ౩౨. *

ఓరాముఁడ-ఓవృక్షమ-ఓశంభువ-ఓకొడుక.

సంబోధనంబునందుఁ బదంబుతుదియుకారేకారంబులకు దీర్ఘంబు విభాషనగు. ౩౩. *

ఓరాముఁడా-ఓరాముఁడ. ఓచెలియా-ఓచెలియ. ఓహరీ-ఓహరి. ఓతండ్రీ-ఓతండ్రి.

కృత్తోత్కంబగు సంస్కృతనామంబుసంబుద్ధిడుజ్ఞునకు లోపంబు విభాషనగు. ౩౪. *

ఓరామ - ఓకృష్ణ. పూర్వసూత్రముచేత దీర్ఘంబు. ఓరామా - ఓకృష్ణా సంస్కృతనామంబనుటఁ జేసి ఓతమ్ముఁడ-ఓబల్లిదుఁడ ఇత్యాదులందు లోపంబు లేదు.

ఉదంతసంస్కృతనామంబుమీఁది సంబుద్ధిడుజ్ఞునకు నూకారంబు ప్లుతంబాదేశంబు విభాషనగు. ౩౫. *

ఓవిష్ణూ 3- ఓశంభూ 3 - పక్షంబునందు విష్ణుఁడ - శంభుఁడ - ఇత్యాది.

సంబోధనంబునందు బహువచనంబున కారగాగమంబగు ౩౬. *

ఓరాములార - ఓకృష్ణులార. దీనికిం బాక్షికంబుగ దీర్ఘంబగు. ఓరాములారా-ఓకృష్ణులారా.

మధ్యమపురుషయోగంబునం దారగాగమంబు విభాషనగు. ౩౭. *

వినుఁడు బాలకులు - వినుఁడుబాలకులార, వచ్చితిరి కాంతలు - వచ్చితిరికాంతలార.అన్నలార నిమ్ముసడిగెద నొకమాట-ఇచ్చట మధ్యమ పురుషయోగంబు లేమిం జేసి యారగాగమంబు నిత్యంబు.

అదంతంబయి దీర్ఘపూర్వలోపధంబయిన మహత్తుమీఁది విభక్తి
లకారంబునకు రేఫంబగు ౩౮. *

బాలురు-బాలురను - బాలురచేతను ; నృపాలురు-నృపాలురను-నృపాలురచేతను. దయాళుశబ్దంబున కిట్లు రేఫంబు గానంబడియెడి. దయాళురు-దయాళురను-దయాళురచేతను.

అమహన్నపుంసకముల కదంతములకు మువర్ణకంబగు. ౩౯. *

వృక్షము-ఋక్షము, దైవము-కళత్రము-అపత్యము, క్లీబంబులు మిత్రాదు లనుసూత్రంబునఁ బాక్షికంబుగం బుంలింగత్వం బతిదేశించుటం జేసి మిత్రాదిశబ్దంబులకు ద్వైరూప్యం బెఱుంగునది. ఉ. మిత్త్రుఁడు-మిత్రము-శరణుఁడు-శరణము.

వానికి మువర్ణకేతరం బయినవిభక్తి పరంబగునపుడు
ముగాగమంబగు. ౪౦. *

వృక్షములు - వృక్షమును - ఋక్షములు - ఋక్షమును.

మువర్ణకంబునకు విధించుకార్యము ముగాగమంబునకునగు. ౪౧. *

మువర్ణకంబునకు విధించు లోపాదేశాదికార్యములు ముగాగమమునకు సహితము వచ్చునని యర్థము.

మువర్ణకంబునకు మాముడియేనిం బూర్ణబిందుపూర్వకబువర్ణం బేసి
విభాష నగు. ౪౨. *

వృక్షమ్ము - వృక్షంబు; ఋక్షమ్ము - ఋక్షంబు. పూర్వసూత్రము చేత ముగాగమమున కీకార్యంబగు. వృక్షమ్ములు - వృక్షంబులు - ఋక్షమ్ములు - ఋక్షంబులు.

లు - ల - న - లు పరంబులగునపు డాకానొకచో ముగాగమంబునకు లోపంబును దత్పూర్వస్వరంబునకు దీర్ఘంబును విభాషనగు. ౪౩. *

వజ్రాలు - వజ్రాలను - వజ్రాన; పగడాలు - పగడాలను - పగడాన. ఒకానొకచోట ననుటచే నీకార్యంబునకుం బ్రయోగవైరళ్యంబు సూచింపంబడియె.

ఇగ్లారాయుగంతంబుల ప్రథమైకవచనంబునకు లోపంబగు. ౪౪. *

ఇకారాంతములకు గ్లౌరై శబ్దములకు మఱి యుగాగమాంతంబులకుం బ్రథమైకవచనలోపంబగు. హరి-గిరి- శ్రీ - ధీ.

ఇత్తునకు బహువచనంబు పరంబగునపు డుత్వంబగు. ౪౫. *

హరులు - గిరులు- కవులు - రవులు- యామినులు - భామినులు. తపరకరణంబుచే దీర్ఘంబున కుత్వంబు లేదు. శ్రీలు - స్త్రీలు ఒకోరీలు.

వికృతియం దికారాంతముల యుపోత్తమేత్వంబునకు బహువచనము పరంబగునపు డుత్వంబగు. ౪౬. *

ఇచ్చట వికృతిశబ్దముచే సంస్కృతసమేతరంబు గ్రహింపవలయు. కలికి - కలుకులు - ములికి - ములుకులు - చెలిమి - చెలుములు - బలిమి - బలుములు. ఉపోత్తమేత్వంబున కనుటంజేసి జిగి-నిసి - ఇత్యాదులం దుత్వంబు లేదు జిగులు - నిసులు.

రల డోపధ నవార్థాదుల యుపోత్తపేత్వంబున కుత్వంబుగిలుగదు ౪౭.

పందిరి - పందిరులు, పిడికిలి - పిడికిళులు; రాపిడి - రాపిడులు; తొమ్మిది - తొమ్మిదులు.

ఉకారాంత గోశబ్దంబుల కంతట వువర్ణకంబగు. ౪౮. *

తరువు- ధేనువు-మధువు-గోవు. అంతట సనుట స్త్రీలింగప్రథమైకవచనలోపబాధనార్థము.

వువర్ణ కేతరవిభక్తి పరమగుచో నుకారాంతంబులకు బహుళంబుగా గోశబ్దంబునకు నిత్యంబుగా వుగాగమంబగు ౪౯. *

తరువులు-తరులు-ధేనువులు, ధేనులు - గోవులు.

ఉకారాంతం బగు మహత్తునకు డువర్ణకము బహుళముగానగు. ౫౦. *

విష్ణువు-విష్ణుఁడు; శంభువు - శంభుఁడు, వసువు- వసుఁడు.

కద్రువ నాగమాత. ౫౧. *

కద్రుస-కద్రుసలు-కద్రువను-కద్రువలను.

ఋకారాంతంబున కత్వంబును స్త్రీవద్భావంబునగు. ౫౨ *

భ్రాత-జామాత-కర్త-భర్త-హర్త-గంత-హంత.

విధాతృ ధాతృ దాతృ సవితృ నేతృ శబ్దంబులకు మహత్తుల కత్వస్త్రీవద్భావంబులు విభాషనగు. ౫౩. *

విధాత-విధాతృఁడు-ధాత-ధాతృఁడు దాత- దాతృఁడు సవిత- సవితృఁడు-నేత- నేతృఁడు.

నామంబుల తుదిదీర్ఘంబునకు హ్రస్వంబగు. ౫౪ *

రమా - రమ - వనితా - వనిత - విద్యా - విద్య - లక్ష్మీ - లక్ష్మి - సేనానీ - సేనాని. ఇట్లు కృతహ్రస్వములకు హ్రస్వాంతములకుఁబోలెఁ గార్యంబగు. లక్ష్ములు- సేనానులు సిరులు.

ఏకాక్షరంబులకు హ్రస్వంబు లేదు ౫౫ *

క్ష్మా-మా భా- శ్రీ- స్త్రీ హ్రీ-ధీ-భీ భ్రూవు

వృద్ధాదుల డుజ్ఞునకు లోపము విభాషనగు. ౫౬. *

వృద్ధు వృద్ధుఁడు మూర్ఖు-మూర్ఖుఁడు నీచు - నీచుఁడు గృహస్థు- గృహస్థుఁడు - చార్వాకు - చార్వాకుఁడు.

స్త్రీలింగంబుల ప్రథమైకవచనంబునను లోపంబునగు ౫౭. *

రమ-కుసుమ-వనిత-ఘనత-విద్య-దేవత మీననేత్ర.

చరిత్రాదుల మువర్ణకంబునకు లోపంబు బహుళంబుగానగు. ౫౮. *

చరిత్ర - చరిత్రము - చరిత - చరితము. అలక - అభిలాష - అంకుశ - ఘోష - తరంగ - భ్రమ - విజృంభణ - వధ - వేగ - స్ఫురణ - హంస ఇత్యాదులు చరిత్రాదులు బాహుళకమువలన దర్భాదులకు ములోపంబు నిత్యంబు దర్భ - పనస - ఇత్యాదులు.

స్వర్గివాచి దేవసురశబ్దంబు లేకత్వబహుత్వంబులం
బ్రయోగింపంబడు. ౫౯ *

దేవుఁడు _ సకలసురులు. స్వర్గివాచియనుటచే భూదేవులు-భూసురుఁ డనుప్రయోగంబు లబాధితంబులయ్యె.

సురశబ్దంబు నిత్యంబుగా నసురశబ్దము వైకల్పికముగా స్త్రీతుల్యంబు
లగు ; సంస్కృతసమాసంబునఁ గావు. ౬౦. *

సురలు _ అసుర _ అసురుఁడు. నిఖిలసురులు - రావణాసురుఁడు. ఎల్లసురలు _ ఎల్లయసురలు _ ఎల్లయసురులు

దూతాదులకు స్త్రీత్వంబు బహుళంబుగ నగు. ౬౧. *

దూత-దూతుఁడు_యోధ_యోధుఁడు_శుంఠ-శుంఠుఁడు. బహుళగ్రహణముచే నమహత్త్వంబునందు స్త్రీత్వంబు నిత్యంబు సింగంబు దూత యగుజంబుకంబు.

పృథ్వీవాచి భూశబ్దంబునకు భువియగు ౬౨. *

భువి - భువులు - భువిని _ భువులను.

నౌశబ్దంబునకు నావ యగు. ౬౩. *

నావ-నావలు. మహానావ. కొందఱు నావి యనియు నాదేశంబగునందురు.

రైగ్లౌశబ్దంబుల కోత్వంబు విభాషనగు. ౬౪. *

ఇగ్గాసూత్రముచేతం బ్రథమైకవచనమునకు లోపంబు. రో_రై-గ్లో - గ్లా.

ఐకారం బీతుల్యంబు. ౬౫. *

రైని_రైకి_కైని_కైకి_పైని_పైకి.

కంధరాదులు క్లీబతుల్యంబులు బహుళంబుగానగు. ౬౬. *

కంధరము-కంధర. విధాశబ్దమునకుఁ గ్లీబతుల్యత్వంబు నిత్యంబు-విధము. కంధరా నాసికా భిక్షా దంష్ట్రా గ్రీవాపాదు కోల్కా ప్రభృతులు కంధరాదులు.

## ఇంక హలంత ప్రకరణము.

హలంతంబు ప్రథమైకవచనాంతతుల్యం బిందు నామంబగు. ౬౭. *

రుక్ - రాట్ - మరుత్ - వీరుత్ - కర్మ - నర్మ, శ్వశబ్దంబు దప్ప నకారాంతంబు లెల్లం బ్రథమైకవచనతుల్యంబులె యగు నని యెఱుంగునది.

ఉగాగమంబును ద్విత్వంబును దుదిహల్లున కగు ౬౮. *

ఉగాగమాంతంబులు కిగ్లాసూత్రముచేఁ బ్రథమైకవచన లోపం బగు. రుక్కు - రాట్టు - మరుత్తు - వీరుత్తు. ఉగాగమంబు లేమింజేసి యచల నాంతంబులు కస్త్రీలింగంబులకుం బ్రథమైకవచనలోపంబు లేదు. కర్మము - నర్మము - చర్మము సుధన్వుఁడు - సుత్రాముఁడు.

దీర్ఘంబుమీఁదిహల్లునకు ద్విత్వంబు బహుళంబుగా నగు. ౬౯. *

వాక్కు - వాకు, స్వరాట్టు - స్వరాటు.

మతుబాదికంబు ద్వితీయైకవచనాంతతుల్యంబు నామంబగు ౭౦. *

శ్రీమంతమ్ - గుణవంతమ్ - విద్వాంసమ్ - అనడ్వాహమ్. శ్వానమ్ - ఉపానహమ్ - అప్సరసమ్ - ఇత్యాదులు

దానియంతిమమకారంబునకు లోపంబగు. ౭౧. *

శ్రీమంత - గుణవంత - విద్వాంస - అనడ్వాహ - ఇత్యాది. వీని కజంతములకుం బోలె డుమాదులు యథాయోగ్యంబుగ నగు. అతఁడు శ్రీమంతుఁడు - ఇతఁడు గుణవంతుఁడు - వానివంశము శ్రీమంతము - వీనివంశము గుణవంతము - విద్వాంసుఁడు - విద్వాంసము అనడ్వాహము - శ్వానము - అప్సరస నత్యర్థాణాలకుణంబుచే స్త్రీత్వంబున మతుబాదులు ఙ్యంతంబులె యిందు గ్రహింపంబడు శ్రీమతి - గుణవతి - విదుషి - శుని. మహతి వాచ్యం బగునపుడు శ్రీమంతురాలు - గుణవంతురాలు - విద్వాంసురాలనియుఁ బ్రయోగింపఁదగు.

ముదాదులకుఁ బ్రథమైకవచనలోపంబు లేదు ౭౨. *

ముదము - ఉపానహము - స్రజము.

ఋత్విగాదులు ద్వితీయైకవచనాంతతుల్యంబులు విభాషనగు. ౭౩. *

ఋత్విజుఁడు - ఋత్విక్కు - నీవృతము - నివృత్తు. ఋత్విగాదికం బాకృతిగణంబు.

ఒకానొకచో మహత్త్వంబునందును మఱు ప్రకారంబున కానా దేశంబు విభాషనగు. ౭౮. *

హనుమానుఁడు-హనుమంతుఁడు. భగవానుఁడు - భగవంతుఁడు. ఇత్యాది.

విశ్వకర్మాదులకు స్త్రీత్వంబగు. ౭౯. *

స్త్రీలింగత్వాతిదేశంబుచేత నుత్వడుక్కులు లేవని యెఱుంగునది. విశ్వకర్మ - కృష్ణవర్మ - అశ్వత్థామ - యువ - యజ్వ - ఇత్యాదులు

మహద్వాచకమయి పుంలింగంబగు బ్రహ్మశబ్దమునకు స్త్రీత్వంబగు. ౭౬.*

బ్రహ్మ - ఈశబ్దము చతుర్ముఖ ఋత్విగ్విప్రులకు వాచకంబు. తత్వ తపోవేదయోగవాచకంబగు నేని బ్రహ్మము నాఁబడు

ఆత్మేమనిజంతంబులకు నాంతము లగుమనుజసంజ్ఞలకు స్త్రీత్వంబు బహుళంబుగా నగు ౭౭ *

ఆత్మ - ఆత్మము - ఆత్ముఁడు మహిమ - మహిమము, అణిమ-అణిమము, గరిమ - గరిమము, లఘిమ - లఘిమము, దేవశర్మ దేవశర్ముఁడు.

మహత్త్వంబున స్వార్థపరంబగు రాజశబ్దము రాజు నాఁబడు. ౭౮. *

రాజు - ఖగరాజు. అమహత్త్వంబునందు రాజము - నృకీరాజము ఉపసర్జనత్వంబునందు - హతరాజుఁడు పరిశురాముఁడు.

జగదింద్రజిత్తులతకారంబునకు లోపంబు విభాషనగు. ౭౯. *

జగము - జగత్తు, ఇంద్రజి ఇంద్రజిత్తు. ఋత్విగాదియగుటంజేసి యింద్రజితుండనియు వాఁడంబడు.

సాంతంబుల తుదిసకారంబునకు లోపంబు బహుళంబుగా నగు. ౮౦.*

ఉరము - ఉరస్సు - వక్షము - వక్షస్సు - అర్చి - అర్చిస్సు-ధనువు - ధనుస్సు - ఆయువు - ఆయుస్సు - బహుళగ్రహణంబునంజేసి పయః ప్రభృతుల సకారంబునకు లోపంబు లేదు. పయస్సు - వయస్సు - సరస్సు.

మహద్వాచకంబులగు సాంతంబుల కంత్యలోపంబు లేని ద్వితీయైకవచనాంత తుల్యత్వంబే నగు. ౮౧. *

అంగిరుఁడు - అంగిరసుఁడు ఉగ్రశ్రవుఁడు - ఉగ్రశ్రవసుఁడు - ప్రచేతుఁడు - ప్రచేతసుఁడు ఊర్ధ్వరేతుఁడు - ఊర్ధ్వరేతసుఁడు.

వేధ పురోధ పురోధసుఁడు. ౮౨. *

వేధశ్శబ్దమునకు నిత్యంబుగాఁ బురోధశ్శబ్దమునకు వైకల్పికముగా సలోపస్త్రీవద్భావంబులు దీనిచే నిపతింపంబడియె.

మనఃప్రభృతుల సకారంబునకు ద్విత్వంబు విభాషనగు. ౮౩. *

మనసు - మనస్సు - శిరసు-శిరస్సు - సదసు - సదస్సు - సలోపం బయ్యెనేని - మనము - శిరము - సదము.

దుహ్రాచ్ఛబ్దంబులకు దివిహ్రాది యగు. ౮౪.

దివి - దివులు - హ్రాది - హ్రాదులు.

స్త్రీలింగంబులెల్ల స్వస్వనియతంబులగు స్త్రీప్రత్యయంబులంగూడియుందుఁ బ్రవర్తిల్లు ౮౫. *

| నామము | .... | స్త్రీప్రత్యయాంతము | .... | తత్సమము. |
|---|---|---|---|---|
| కర్తృ | .... | కర్త్రీ | .... | కర్త్రి. |
| జనయితృ | .... | జనయిత్రీ | .... | జనయిత్రి. |
| భాగ్యశాలిన్ | .... | భాగ్యశాలినీ | .... | భాగ్యశాలిని. |
| బుద్ధిశాలిన్ | .... | బుద్ధిశాలినీ | .... | బుద్ధిశాలిని. |
| మతిమత్ | .... | మతిమతీ | .... | మతిమతి. |
| గుణవత్ | .... | గుణవతీ | .... | గుణవతి. |
| విద్వస్ | .... | విదుషీ | .... | విదుషి. |
| వనజముఖ | .... | { వనజముఖీ<br>{ వనజముఖా | ....<br>.... | { వనజముఖి.<br>{ వనజముఖ. |
| మీననేత్ర | .... | మీననేత్రా | .... | మీననేత్ర. |

అంగాదులకుఁ దప్ప సంయోగోపధంబులకు జీప్ప్రత్యయంబు లేమిం జేసి మీననేత్రి-పద్మనేత్రి-ఇత్యాదు లసాధువులు.

మహతీతరంబులగు స్త్రీలింగంబుల విశేషణంబులకుఁ గ్లీబత్వంబు విభాషనగు. ౮౬. *

పద్మలతమనోహరి-పద్మలతమనోహరిణి. హ్రాద్యంబగువిద్య-హ్రాద్య యగువిద్య. మొదవులలోఁ గపిల వరిష్ఠంబు-కపిలవరిష్ఠ.

భవచ్ఛత్రాదుల కిందుఁ బ్రయోగంబులేదు. ౮౭. *

భవదాదులగు హలంతసర్వనామంబులకును శతృ శేషాంతాదులకును దెనుఁగుభాషయందు వ్యవహారంబులేదని యర్థము. సమాసంబులందొలుతం గదిసి యిందుం బ్రయుక్తంబులగు. భవద్గుణంబులు-త్వదాశ్రయము-మత్పుణ్యము-లసద్రూపము-భవిష్యత్కాలము - ధూర్వహము-ఇత్యాదులెఱుంగునది.

ఇది తత్సమపరిచ్ఛేదము.

— — -

## ఆ చ్ఛి క ప రి చ్ఛే ద ము.

సంస్కృతసమేతరం బయిన యీభాష యచ్చయనంబడు. ౧ స్పష్టము.

ఆచ్ఛికశబ్దంబు లెల్లం బెఱుచుగ స్త్రీసమంబులుం గ్లీబసమంబులునయియుండు. ౨. *

స్త్రీసమత్వాతిదేశంబుచేఁ బ్రథమైకవచన లోపాదికంబును గ్లీబసమత్వాతిదేశంబుచే మువర్ణకంబు నగునని యెఱుంగునది. అన్న-మిన్న-అద్ద-గద్ద-జాణ-గాణ-ఓపి గోపి ఇత్యాదులు స్త్రీసమంబులు బియ్యము-నెయ్యము అల్లము-మొల్లము-సున్నము సన్నము- ఇత్యాదులు క్లీబసమంబులు. తఱుచుగ ననుటచేఁ బుంలింగతుల్యంబులుం గొండొకకలవని తాత్పర్యము. కొమరుఁడు-చందురుఁడు-జముఁడు-కందుఁడు-ఇత్యాదులు.

బల్లిదాదులు సంస్కృత తుల్యంబులు. ౩. *

మహత్త్వంబున వీనికుత్వడుజాదులు సమహత్త్వంబున మువర్ణకాదులును స్త్రీత్వంబునం దొలుశబ్దముతోడ సమాసంబునుం గలుగునని యెఱుంగునది. బల్లిదుఁడు-బల్లిదము-బల్లిదురాలు. బల్లిద-అక్కజ-కావల-బెట్టిద-బెడిద-మిసిమింత-మొక్కల ఇత్యాదులు బల్లిదాదులు.

మహత్తులగు మగాదులకుం గయిరాదులకును డుజ్ఞగు నుత్వంబు గాదు. ౪.

మగఁడు మనుమఁడు-కయిరఁడు-కత్తెఁడు. మగ-మనుమ-రాయ-పాప-ప్రే-తే-ఈ-కా ప్రత్యయాంతంబులు - ఇత్యాదులు మగాదులు. కయిర-కత్తెర-జన్న-నీల-ఇత్యాదులు కయిరాదులు.

పగతాదుల బహువచన లకారంబునకు రేఫంబగు. ౫. *

పగతురు-అల్లురు-నెయ్యురు-బలియురు మార్తురు.

కొన్ని డుమంతంబుల బహువచన లకారంబునకు రేఫంబును దానికి ముందు పూర్ణబిందు పూర్వక డకారంబు నగు. ౬. *

గండండ్రు-మిండండ్రు-ఇత్యాదులు.

కాప్రత్యయంబుమీఁది బహువచన లకారంబునకు లఘ్వలఘు రేఫంబులును లఘు రేఫంబునకు ముందు పూర్ణబిందుపూర్వక డకారంబునగు. ౭. *

విలుకాండ్రు - విలుకాఱు - వేఁటకాండ్రు - వేఁటకాఱు - వేడుకకాండ్రు - వేడుకకాఱు.

తేప్రభృతుల బహువచనమునకు ముందు డుజ్జగు. ౮ *

తేఁడులు-తేండ్లు.

కూఁతుశబ్దము ప్రథమైకవచనంబునకు రువర్ణంబగు. ౯. *

కూఁతురు-కూఁతులు. కూఁతురులు-కూఁతుళ్లు కూఁతురి నిత్యాది రూపంబులు గ్రామ్యంబులని యెఱుంగునది.

చెయువు బహువచన లకారంబున కలఘు రేఫంబు విభాషనగు ౧౦ -

చెయువుఱు-చెయువులు-చెయువుఱను-చెయువులను.

ఆల్వాదుల బహువచన లకారంబునకు రేఫంబును మునుపటి లువర్ణంబునకు బిందుపూర్వక డకారంబు నగు. ౧౧. *

ఆండ్రు-ఆండ్రను. ఆలు-చెలియలు - చెల్లెలు-కోడలు-మఱఁదలు. ఇవి యాల్వాదులు.

బహువచనము పరంబగునపుడు డ-ల-ట-ర-ల యుత్వంబునకు లోపంబు బహుళంబుగానగు. ౧౨. *

గుండ్లు-గుండులు. గిండ్లు - గిండులు. కాళ్లు-కాలులు. మొసళ్లు మొసలులు. గొంట్లు - గొంటులు తుంట్లు - తుంటులు. గోర్లు-గోరులు. సీవిర్లు-సీవిరులు. బహుళగ్రహణముచే విల్లులు - పల్లులు-పులు లిత్యాదులందు లోపంబు లేదు. తత్సమంబులం గోటి పిప్పలి శబ్దంబుల కీకార్యంబు చూపట్టెడు. కోట్లు-కోటులు-పిప్పళ్లు పిప్పలులు.

బహువచనము పరంబగునపు డసంయుక్తంబులయి యుదంతంబులయిన
డ-ల-ర-ల కలఘులకారంబు బహుళంబుగానగు ౧౩. *

త్రాళులు - త్రాడులు గుమ్మళులు - గుమ్మడులు. మొగిళులు - మొగిలులు పిడికిళులు పిడికిలులు. ఊళులు - ఊరులు పందిళులు-పందిరులు.

బహువచన శ్లిష్టంబులయి యద్విరుక్తంబులయిన డకార లకారంబుల
కలఘులకారంబు నిత్యంబుగ నగు. ౧౪. *

త్రాళ్లు - గుమ్మళ్లు- మొగిళ్లు- మొసళ్లు-విళ్లు-సిళ్లు.

సమానపదంబునందు సంయోగంబు పరంబగునపు డెల్లచో ఖండబిందు
నకుం బూర్ణంబగు. ౧౫ *

అనఁటులు - అనంట్లు పనఁటులు-పనంట్లు గోఁటులు - గోంట్లు. తేఁటులు - తేంట్లు ఏఁడులు-ఏండ్లు, కాఁడులు-కాండ్లు. ఏండ్లు - కాండ్లిత్యాదులందు డాకు ళాదేశంబు కొందఱు వక్కాణించిరి, తెనుఁగున బిందుపూర్వకస్థిరంబు లేమింజేసి యది గ్రాహ్యంబుగాదు.

ఔపవిభక్తికంబుల లిఁవర్ణ సలలువర్ణంబులకు బహువచనంబు పరంబగు
నపుడు పూర్ణబిందు పూర్వక డువర్ణంబు బహుళంబుగానగు. ౧౬. *

కొడవలి కొడవండులు ఉల్లోపంబు-కొడవండ్లు - పక్షంబునందలఘులకారంబు - కొడవళులు కొడవళ్లు- కొడవలులు. గోఁకలి ప్రభృతుల కిట్లు రూపంబు లెఱుంగునది ఇల్లు ఇండులు ఇండ్లు ఇల్లులు ఇట్లు-కల్లు పల్లు ముల్లు విల్లు శబ్దంబులకు రూపంబులు తెలియునది ముద్యనిమ్నార్థకంబులయిన కల్లు పల్లు శబ్దంబులును తాల్లుప్రభృతిశబ్దంబులు ననౌపవిభక్తికంబు లగుటంజేసి వాని కీకార్యంబు లేదు.

ఒకానొకచో నామంబు సంశ్లిష్టబహువచనాంతతుల్యంబయి బహువచ
నంబు నెనయు. ౧౭. *

కొడవండ్లులు-కొడవండ్లులను-కొడవళ్లులు-కొడవళ్లులను.

ఇట్లు ప్రయోగదృష్టంబులు గ్రహించునది.

కలన్వాదుల నువర్ణంబు కుజ్జగు, బహువచనము పరంబగునపుడు నిత్యము
గానగు. ౧౮. *

కలఁకు-కలను-కలఁకులు. కలను- కెలను- కొఱను-కొలను- గవను-నెఱను-మ్రాను-వరను-వలను-ఇవి కలన్వాదులు.

అట్లు రేనుగోను శబ్దంబుల నువర్ణంబు గుఞ్ఞగు. ౧౯. *

రేఁగు-రేను-రేఁగులు. గోఁగు-గోను గోఁగులు.

బహువచనంబు పరంబగునపుడు చేను పేను మీనుశబ్దంబుల నువర్ణంబు లోపించు. ౨౦. *

చేను-చేలు పేను-పేలు మీను-మీలు.

బహువచనంబు పరంబగునపుడు రేయి ప్రభృతుల తుదియక్షరంబు లోపించు. ౨౧. *

రేయి-రేలు. ఱాయి-ఱాలు. వేయి-వేలు. వ్రాయి-వ్రాలు ఇత్యాదులు. ఈలోపంబు సమాసంబులందుం జూపట్టెడు. రేరాజు - మగఱాపతకము-వేవెలుఁగు

బహువచనంబు పరంబగునపు డావు ప్రభృతులతుదియక్షరంబునకు లోపంబు విభాషనగు ౨౨. *

ఆవు ఆలు-ఆవులు జాము-జాలు-జాములు. చుట్టము - చుట్టలు - చుట్టములు. మీసము-మీసలు-మీసములు.

ఇయకు మాఱుగా నామాంతంబున కెత్వంబుబహుళంబుగానగు. ౨౩. *

కన్నియ-కన్నె జన్నియ-జన్నె. వన్నియ-వన్నె కొంచియము కొంచెము. కొండియము-కొండెము బహుళగ్రహణముచే సందియము కాఱియ మొదలగు శబ్దంబులం దెత్వము లేదు ఇయశబ్దంబునం దికారలోపంబు కొందఱువకాణించిరి. అయ్యది ప్రయోగంబులందు మృగ్యంబు. ముత్తియశబ్దంబునందు మాత్రమిత్వలోపంబు గానంబడియెడి ముత్తియము ముత్తెము-ముత్యము.

## సర్వనామ ప్రకరణము.

అన్ని ప్రభృతులు సర్వనామంబులు. ౨౪. *

అన్ని-ఇన్ని ఎన్ని-కొన్ని-పెక్కు-పలు-ఆ ఈ. ఏ-నీ-నా - మన-తా-సంఖ్యావాచకంబులు అన్ని ప్రభృతులు. వీనికిం బ్రథమాంతరూపంబులుదాహరించెద. వీనిలోఁదుమంతంబుల కెల్లన్యాగమంబు పూర్వోక్తంబు

స్మరించునది. బహువచన లకారంబునకు రాదేశంబును బూర్వాగమంబును బ్రథమాబహువచనంబునుంబోలె నెఱుంగునది. విశేషాకారంబులు గలిగెనేని గొండొకచోఁ ద్వితీయవఱకును గొండొకచోఁ దృతీయ యందాఁక రూపంబు వఱకును రూపభేదంబులు వక్కాణించెద. శేషంబూహించునది. అన్ని మొదలగుశబ్దంబు లాఱును ద్విప్రభృతి సంఖ్యావాచకంబులును మహదర్థంబులు బహువచనాంతంబులగు-అమహదర్థంబు లేకవచనాంతంబులగు. ఇందు నీ మొదలగు నాలుగుశబ్దంబులు సర్వార్థంబులం దుల్యరూపంబులయియుండు.

మ-అనునది మహదర్థమనుటకు అ-అనునది యమహదర్థమనుటకు ప్ర మొదలయినవి ప్రథమాదివిభక్తులకును సంకేతములుగా నిందు గ్రహించునది.

మ    అ

సర్వతావదర్థకము

ప్ర. { అందఱు / అందోఱు. } ....అన్ని.

ఇయదర్థకము.

ప్ర. ఇందఱు ....ఇన్ని.

కియద్యావదర్థకము.

ప్ర. ఎందఱు. ....ఎన్ని.

కతిపయార్థకము.

ప్ర. కొందఱు. ....కొన్ని.

బహ్వర్థకము.

ప్ర. { పెక్కండ్రు / పెక్కురు. } పెక్కు. దీనికి బహువచనముం గలదు. పెక్కులు.

ఈశబ్దంబు లోపవిభక్తికంబు లగుటం జేసి - అన్నిటి - అన్నింటి- ఇన్నిటి - ఇన్నింటి - ఎన్నిటి - ఎన్నింటి - కొన్నిటి - కొన్నింటి - పెక్కిటి - పెక్కింటి యనురూపంబులు ద్వితీయాద్యేకవచనంబులు పరంబు లగునపు డమహత్త్వంబునం దగునని తెలియునది.

బహ్వర్థకము

ప్ర. { పలుగురు / పలుగుండ్రు } అమహత్త్వంబున దీనికి న్యస్త ప్రయోగంబు లేదు.

మ.

తదర్థకము.

ప్ర. వాఁడు.... { వారు / వాగలు / వాండ్రు. }

ద్వి. వానిని.... { వారిని / వారలను / వాండ్రను. }

అ.

ప్ర. అది .... అవి.
అద్ది .... అవ్వి.
అయది .... అయవి.
అయ్యది .... అయ్యవి.

ద్వి. దానిని / ఆదానిని / అద్దానిని .... వానిని.

మ.

ఇదమర్థకము.

ప్ర. వీఁడు. .... వీరు / వీరలు / వీండ్రు.

ద్వి. వీనిని. .... వీరిని / వీరలను / వీండ్రను

అ.

ప్ర. ఇది .... ఇవి
ఇద్ది .... ఇవ్వి.
ఈయది .... ఈయవి.
ఇయ్యది .... ఇయ్యవి.

ద్వి. దీనిని / ఈదానిని / ఇద్దానిని .... వీనిని.

మ.

యత్కిమర్థకము.

ప్ర. ఏఁడు .... ఏరు
ఏవాఁడు. .... ఏవారు / ఏవారలు / ఏవాండ్రు
ఎవ్వాఁడు. .... ఎవ్వారు / ఎవ్వారలు / ఎవ్వాండ్రు.
ఎవ్వఁడు .... ఎవ్వరు / ఎవ్వండ్రు.
ఎవఁడు .... ఎవరు / ఎవండ్రు.

ఏనిని. .... ఏరిని.

ద్వి. ఏవానిని .... ఏవారిని / ఏవారలను / ఏవాండ్రను
ఎవ్వానిని. .... ఎవ్వారిని / ఎవ్వారలను / ఎవ్వాండ్రను
ఎవ్వనిని .... ఎవ్వరిని / ఎవ్వండ్రను
ఎవనిని .... ఎవరిని / ఎవండ్రను.

అ.

ప్ర. ఎది .... ఎవి.
ఏది .... ఏవి.
ఎద్ది .... ఎవ్వి.
ఏయది .... ఏయవి
ఎయ్యది .... ఎయ్యవి.

ద్వి. దేనిని .... వేనిని
ఏదానిని .... ఏవానిని.
ఎద్దానిని .... ఎవ్వానిని.

మహతి వాచ్యంబగు నేకత్వంబున యుష్మదర్థకశబ్దంబు-ఎవ్వరితె-ఎవ్వర్తె-ఎవ్వతె-ఎవరితె-ఎవర్తె-ఎవతె-ఎవ్వరితి-ఎవ్వర్తి-ఎవ్వతి-ఎవరితి-ఎవర్తి ఎవతి-ఎవ్వరితొ-ఎవ్వర్తొ-ఎవ్వతొ-ఎవరితొ-ఎవర్తొ-ఎవతొ ఎవ్వత్తుక-ఎవ్వతుక-ఎవత్తుక-ఎవతుక-అని యిట్టి రెండురూపంబులు నగుయు.

తద్దాదులు మూఁడును మహద్వాచకంబు లేకత్వంబునం గూడ వివక్షించునప్పుడు-అతఁడు-ఆతఁడు, ఇతఁడు-ఈతఁడు ఎతఁడు-ఏతఁడు, అనురూపంబులు నగుయు మహతివాచకంబులు ఆమె-ఆపె-ఆక, ఈమె-ఈపె-ఈక, ఏమె-ఏపె ఏక అనురూపంబులు నగుయు.

యుష్మదర్థకము.

ప్ర { నీవు / ఈవు } .... { మీరు / మీరలు / ఈరు / ఈరలు }

ద్వి. నిన్నును.... మిమ్మును

తృ. నీచేతను.... మీచేతను.

అస్మదర్థకము.

ప్ర { నేను / ఏను. } .... మేము / .... నేము / .... ఏము

ద్వి. నన్నును .... మమ్మును

తృ. నాచేతను .... మాచేతను.

ఉభయార్థకము.

నిత్యబహువచనాంతము

ప్ర. మనము

ద్వి. మనలను.

తృ. మనచేతను-మనలచేతను.

ఆత్మార్థకము.

ప్ర. తాను.... { తాము / తారు / తమరు. }

ద్వి తన్నును....తమ్మును.

తృ తనచేతను... తమచేతను

ఇంక సంఖ్యావాచకంబులు నుదాహరించెదను.

ము.

ఏకార్థకశబ్దము.

ప్ర.

ఒకఁడు .... { ఒకరు / ఒకండ్రు. }

ఒక్కఁడు .... { ఒక్కరు / ఒక్కండ్రు }

ఒక్రఁడు .... { ఒక్రరు / ఒక్రండ్రు }

ఒక్క్రఁడు ... { ఒక్క్రరు / ఒక్క్రండ్రు. }

ఒకగాఁడు .... { ఒకగాలు / ఒకగాలు / ఒకగాండ్లు. }

ఒక్కగాఁడు .... { ఒక్కగాలు / ఒక్కగాలు / ఒక్కగాండ్లు. }

ఒక్కరుఁడు.... { ఒక్కరులు / ఒక్కళులు / ఒక్కళ్లు.

ఒక్కొరుఁడు .... { ఒక్కొరులు / ఒక్కొళులు / ఒక్కొళ్లు.

ఒకరువుఁడు ....ఒకరువులు

ఒకొరువుఁడు ....ఒకొరువులు

ఒక్కరువుఁడు....ఒక్కరువులు

ఒక్కొరువుఁడు .... ఒక్కొరువులు

ఒరుఁడు .... ఒరులు.

ఒరువుఁడు .... ఒరువులు.

ఒండు. .... { ఒండులు. / ఒండ్లు.

ఒడ్డు. .... { ఒడ్డులు / ఒడ్లు.

ద్వితీయాది విభక్తిరూపంబు లూహించునది.

అ.

ప్రథమైకవచనాంతములు.

ఒకటి - ఒకొటి - ఒక్కటి - ఒక్కొటి - ఎక్కటి - ఒకఁడు - ఒకొఁడు - ఒక్కఁడు - ఒక్కొఁడు - ఒండు. ఈ శబ్దంబునకు సంఖ్యావాచకంబునకు బహువచనంబు లేదు.

దీనికి మహతి వాచ్యంబగునపు డేకత్వంబున వక్ష్యమాణరూపంబు లెఱుంగునది.

మహత్యర్థకము.

ఒకరిత - ఒకర్త - ఒకర్తు - ఒకర్తుక-ఒకత - ఒకతుక - ఒకొరిత - ఒకొర్త-ఒకొర్తు-ఒకొర్తుక ఒకొత - ఒకొతుక - ఒక్కరిత - ఒక్కర్త ఒక్కర్తు ఒక్కర్తుక - ఒక్కత-ఒక్కతుక-ఒక్కొరిత - ఒక్కొర్త-ఒక్కొర్తు-ఒక్కొర్తుక - ఒక్కొత - ఒక్కొతుక ఒకరితి-ఒకర్తి-ఒకతి - ఒకొరితి-ఒకొర్తి-ఒకొతి-ఒక్కరితి-ఒక్కర్తి - ఒక్కతి-ఒక్కొరితి-ఒక్కొర్తి- ఒక్కొతి- ఒకరితె- ఒకర్తె ఒకతె-ఒకొరితె - ఒకొర్తె-ఒకొతె-ఒక్కరితె-ఒక్కర్తె- ఒక్కతె - ఒక్కొరితె - ఒక్కొర్తె - ఒక్కొతె -ఓర్త-ఓర్తి-ఓర్తు-ఓర్తుక.

ఇంక ద్విప్రభృతి సంఖ్యావాచకంబులు ప్రథమాంతరూపంబులు వక్కాణించెద.

| మ. | అ. |
|---|---|
| | ప్ర. |
| ఇద్దఱు / ఇరువురు | .... రెండు. |
| మూవురు / ముగ్గురు / ముగురు. | .... మూఁడు. |
| నలుగురు. | .... నాలుగు. |
| అయిదుగురు | .... అయిదు. |
| ఏగురు | .... ఏను. |
| ఆఱుగురు. | .... ఆఱు. |

ఏడుగురు. .... ఏడు.
ఎనమండ్రు. .... ఎనిమిది.
తొమ్మండ్రు .... తొమ్మిది.
పదుగురు
పదురు
పదుగుండ్రు
పదుండ్రు. } .... పది.
పదునొకరు. .... పదునొకటి

ఇచ్చట నేకశబ్దార్థకరూపంబులెల్ల నర్థానురూపంబుగం గూర్చుకొనునది.

పదునొకొరు .... పదునొకొటి.

ఇత్యాదులు.

పన్నిద్దఱు
పన్నిరుగురు. } పండ్రెండు.
పదుమూఁగురు
పదుముగ్గురు
పదుముఁగురు. } పదుమూఁడు.
పదునలుగురు ....పదునాలుగు.

పదునయిదుగురు
పదునేగురు } పదునైదు. పదునేను.
పదునాఱుగురు ....పదునాఱు.
పదునేడుగురు. ....పదునేడు.
పదునెనమండ్రు ....పదునెనిమిది.
పందొమ్మండ్రు ....పందొమ్మిది
ఇరువండ్రు ....ఇరువది
ఇరువదియొకరు } ఇరువదియొకటి.

ఇత్యాదు లూహ్యంబులు.

ముప్పండ్రు .... ముప్పది
నలువండ్రు .... నలువది.
ఏఁబండ్రు .... ఏఁబది.
అఱువండ్రు .... అఱువది.
డెబ్బండ్రు .... డెబ్బది.
ఎనుబండ్రు .... ఎనుబది.
తొంబండ్రు .... తొంబది.
నూఱుగురు .... నూఱు
వేగురు. .... వేయి.
పదివేగురు .... పదివేలు.

రెండు మొదలగునవి యౌపవిభక్తికశబ్దంబు లగుటంజేసి ద్వితీయాది విభక్తులు పరంబు లగునపుడు టింటు లగునని యెఱుంగునది. రెండిటిని - రెండింటిని - రెంటిని. మూఁడిటిని - మూఁడింటిని - మూఁటిని. ఇత్యాదులు. ఏకశబ్దమునకు - ఒంటి- ఒకానొకఁడు - ఒకానొకటి- ఒకానొకత - ఒరిమ - ఒండొకరు - ఓరట్ల - అనురూపంబులును - ద్విశబ్దార్థంబునకు ఇనుమడి - ఈరాఱు - అనురూపంబులు నర్థవిశేషంబులం జూపట్టెడు.

సంఖ్యకుం బూరణార్థంబునం దవగాగమంబగు. ఉ॥

రెండవవాఁడు - రెండవది - మూఁడవవాఁడు - మూఁడవది.

సర్వనామ క్రియాపదంబులబహువచనంబు మహత్తునకుంబోలె మహతి కగు. ౨౮. *

వారిద్దఱు రుక్మిణీసత్యభామలు - వీరుమువ్వురు శ్రీభూనీళలు

అపదాద్యంబయి యసంయుక్తంబయిన గకారంబునకు వకారంబు విభాషనగు. ౨౯.

పలుగుసు - పలువుసు - ఇరుగురు - ఇరువురు - వేగుసు - వేవుసు - తోగ - తోవ - పగలు పవలు.

---

## ఔపవిభక్తిక ప్రకరణము.

ఇ - ఇకి - టి వర్ణంబులు షష్ఠ్యర్థాంబులు ఔపవిభక్తికంబులు ౨౭. *

విభక్తినిమిత్తకంబులయి యాదేశాగమాత్మకంబులయిన ఇ-టి-తి అను వర్ణంబు లౌపవిభక్తికంబు లనంబడు.

ఇవిద్వితీయాద్యేకవచనంబులు పరంబులగునపుడు నామంబులకుం గొన్నింటికిం బ్రాయికంబుగ నగు. ౨౮. /

కాలు - కాలిని - కాలిచే నాగలి - నాగటిని - నాగటిచే. నేయి - నేతిని - నేతిచే. ద్వితీయైకవచనంబు పరంబగునపు డౌపవిభక్తికంబులు గానని కొందఱు వక్కాణించిరి - అట్టియది లక్ష్యంబులకు విరుద్ధంబగుటం జేసి యనాదరణీయంబు.

ఊరు మొదలగునాని కిత్వంబగు. ౩౦ ^

ఊరు - ఊరిని - కాలు - కాలిని - మ్రాను - మ్రానిని - నోరు - నోరిని - చోటు - చోటిని.

టివర్ణంబు గొన్నింటి యంత్యాక్షరంబున కాదేశంబును గొన్నింటికంత్యాగమంబును గొన్నింటికిం బర్యాయంబున రెండును బ్రాయికంబుగ నగు. ౩౧. *

ఆదేశము:—త్రాడు - త్రాటిని, కాడు - కాటిని, నోరు - నోటిని. ఏఱు - ఏటిని ఆగమము —అన్ని - అన్నిటిని, ఎనిమిది - ఎనిమిదిటిని, వేయి - వేయిటిని. ఉభయము —ఏమి - ఏటిని - ఏమిటిని, పగలు - పగటిని - పగలిటిని, మొదలు - మొదటిని- మొదలిటిని, రెండు రెంటిని- రెండిటిని; మూడు - మూటిని - మూడిటిని, నూఱు - నూటిని - నూఱిటిని.

హ్రస్వము మీఁది టివర్ణకంబు ముందు పూర్ణబిందువు
బహుళముగా నగు. ౩౨. *

అన్నింటిని - ఎనిమిదింటిని - పగంటిని - పగలింటిని - రెండింటిని- మూఁడింటిని.

పదాద్యంబగు హ్రస్వంబు మీఁది టివర్ణంబునకు ముందు
పూర్ణబిందు వగు. 33 *

కన్ను - కంటిని, మిన్ను - మింటిని, ఇల్లు - ఇంటిని, పల్లు పంటిని.

బల్లు మొదలగు శబ్దముల కంతాగమంబు టివర్ణంబును రేఫంబున
కొక్కటికి లోపంబు నగు. ౩౪. *

అల్లు - అల్లిటిని - ఒల్లు కల్లు - కొల్లు - గొల్లు - మిల్లు - వల్లు ఇవి యల్లు మొదలయినవి

విభక్తిపరంబగునపుడు గోయి ప్రభృతులకు తుగాగమంబు వికల్పంబగు. ౩౫.

గోయి - గోతులు - గోలని - గోతులను గోయి చేయి దాయి- నాయి - నేయి - వాయి - రోయి - ఇత్యాదులు.

టి - టివర్ణంబులు పరంబులగునపు డుత్వంబునకు దీర్ఘం బగు ౩౬. *

రెండిటికి - మూఁడిటికి - నాలుగిటికి - పగలిటికి - మొదలిటికి - పక్కిటికి. కొండొకచో నుత్వంబునకు దీర్ఘంబు గాకపోవుదు. నెత్తుటికి.

టివర్ణంబు పరంబగునపుడు క్రిందు మీఁదు ముందు ప్రభృతులకు
అత్వంబగు ౩౭ +

క్రిందు - క్రిందటిని - మీఁదు - మీఁదటిని, ముందు - ముందటిని, మాపు - మాపటిని, అప్పుడు - అప్పటిని.

ఔపవిభక్తికముల తృతీయా సప్తముల కత్వం బాదేశంబు
బహుళంబుగా నగు ౩౮. *

గోరను గీఱెను. ఊర నున్నాఁడు. గొంటు నఱికెను. ఇంట లేఁడు. వెలుతుఁ గలిసె. కలుతుఁ బోవు. పసుంబునందు గోరిచేత నూరియం దిత్యాదులు

ఇది యాచ్ఛిక పరిచ్ఛేదము.

## కారకపరిచ్ఛేదము.

ప్రాతిపదిక సంబోధ నోక్తార్థంబులం బ్రథమయగు. ౧. *

ప్రాతిపదికార్థమునందు:—రాముఁడు- రావణుఁడు. నియతోపస్థితికము ప్రాతిపదికార్థము. సంబోధనమునందు:—ఓరాముఁడ-ఓరావణుఁడ- ఉక్తార్థమందు:—రాముఁడు రావణునిసంహరించెను ఉక్తమనఁగాఁ జెప్పఁబడినది ఈవాక్యమందు నాఖ్యాతము కర్తనుజెప్పినదిగావునఁ దద్వాచకమగు రామశబ్దమునకుఁ బ్రథమయయ్యె, రామునిచే రావణుఁడు సంహరింపఁబడియె - ఈవాక్యమందాఖ్యాతము కర్మమును జెప్పినదిగావునఁ దద్వాచకంబగు రావణశబ్దంబునకుం బ్రథమ యయ్యె ననియెఱుంగునది.

కర్మంబున ద్వితీయ యగు. ౨. *

ధాత్వర్థఫలాశ్రయంబు కర్మము నాఁబడు. దేవదత్తుఁడువంటకమును వండెను - ఇట వండె ననుమాటకు వంటచేసెననియర్థము - వంట ఫలము - చేయుట వ్యాపారము - వంట యనఁగాఁబాకము - పాకమున కాశ్రయము కావుటంజేసి వంటకము కర్మంబయ్యె నని యెఱుంగునది.

చేతవర్ణకంబు కర్తకగు. ౩. *

ధాత్వర్థవ్యాపారాశ్రయంబు కర్తనాఁబడు దేవదత్తునిచేత వంటకము వండఁబడియె వండఁబడియె ననఁగావంటచేయఁబడియె నని యర్థము - చేయుటకాశ్రయుఁడగుటంజేసి దేవదత్తుండు కర్తయయ్యె.

చేతవర్ణకంబు హేతుకరణంబులకు గ్రహ్యాదియోగజం బగుపంచమికిని బహుళంబుగా నగు. ౪. *

ఫలసాధనయోగ్యం బగు పదార్థంబు హేతువు. క్రియాసిద్ధిం బ్రకృష్టోపకారకంబు కరణంబు. హేతువునకు—ధనముచేతసౌఖ్యంబు గలుగు; విద్యచేత యశంబుగలుగు. పక్షంబునవలనవర్ణకం బగు. కరణంబునకు:—ఖడ్గంబుచేతఖండించె; కోలచేతఁగూలనేసె. పక్షంబునం దోడవర్ణకంబగు. గ్రహ్యాదియోగంబునందు—జరాసంధుఁడు రాజులచేతఁ గప్పంబుగొనియె. మైత్రుండు చైత్రునిచేత ఋణంబుగొనియె. ఈయర్థం

బును నీచేత నెఱింగితి-ఈవృత్తాంతంబు వానిచేతవింటి. పక్షంబున వలన వర్ణకంబగు. ఇత్యాదికంబు లెఱుంగునది.

కరణ సహార్థ తుల్యార్థ యోగంబులం దృతీయకుం దోడవర్ణకం బగు.౫.

కరణంబునందు — కోలంతోడంగూాల నేసె-సహార్థంబునందు — రాజు సేనలతోడవచ్చె - సేనాసహితుండయి వచ్చెనని యర్థము. తుల్యార్థ యోగంబునందు — చైత్రునితోడ మైత్రుండు తుల్యుండు - తృతీయ కనుటం జేసి చైత్రునకు మైత్రుండు తుల్యుండని తుల్యార్థయోగంబున షష్ఠియు నగు.

పచ్యర్థాముఖ్యకర్మంబునకుఁ దోడకు వర్ణకంబులు ప్రాయికంబుగా నగు.౬.

మైత్రుండు చైత్రునితోనిట్లనియె-మైత్రుండుచైత్రున కిట్లనియె. ప్రాయికం బనుటచే నొకానొకచో ద్వితీయయునగు

ఉపయోగంబునం దాఖ్యాతకుం దోడవర్ణకం బగు ౭. *

నియమపూర్వకవిద్యాస్వీకారం బుపయోగంబనంబడు. రామకృష్ణులు సాందీపునితోడఁ వేదంబులం జదివిరి-సాందీపునివలన నని యర్థము.

సంప్రదానంబునకుం జతుర్థి యగు. ౮. *

త్యాగోద్దేశ్యంబు సంప్రదానంబు నాఁబడు జనకుండురాముని కొఱకుఁ గన్యనిచ్చెను. కొన్ని యెడల నుద్దేశ్యమాత్రంబునకగు పురుషార్థంబు కొఱకు యత్నింపవలయు చతుర్థికమాఱుగా షష్ఠియె తెలుచుగాఁ బ్రయోగంబులం గానంబడియెడి. జనకుండు రామునకుం గన్య నిచ్చెను - పురుషార్థంబునకు యత్నింపవలయు

అపాయ భయ జుగుప్సా పరాజయ ప్రమాద గ్రహణ భవన త్రాణ విరామాంతర్ధి వారణంబు లెద్దాననగు దానికి వలన వర్ణకం బగు. ౯. *

అపాయము-విశ్లేషము. భయము - వెఱపు.జుగుప్స-ఏవ. పరాజయము-ఓడ్పోవుట. ప్రమాదము - పరాకు. గ్రహణము-కొనుట-ఎఱుంగుట - వినుట - ఇత్యాది భవనము - పుట్టుట. త్రాణము - కాచుట. విరామము - విరమించుట అంతర్ధి-మఱుఁగుట. వారణ - వారించుట. అపాయంబునకు-మైత్రుండు రాజ్యంబువలన భ్రష్టుం డయ్యె. భయంబునకు - చోరునివలనభయపడియె. జుగుప్సకు-పాపంబువలన నేవగించె. పరాజయమునకు - అధ్యయనమువలన డస్సె ప్రమాదంబునకు-పాడి వలనం బరాకువడియె. గ్రహణంబునకు - మైత్రునివలన ధనంబుగొనియె.

భవనంబునకు - మనువువలనం బ్రజలుపుట్టిరి త్రాణంబునకు - చోరుని వలనంగాచె. విరామంబునకు - భోగంబులవలనవిరమించె. అంతర్ధికి - కృష్ణుండు తల్లివలన దాఁగె వారణంబునకు - శోకంబువలనవారించె ఈ పంచమికి షష్ఠియుంగొండొకయెడలనగు - చోరునకువెఱచె- పాపంబున కేనగించె- అధ్యయనంబునకు పెస్నె - పాడికిం బగాకుపడియె-మనువునకు నిక్ష్వాకుండు పుట్టె-ఇత్యాదు లూహించునది

ఉండిపదం బొకానొకచో వలన నర్థకంబున కనుప్రయుక్తంబగు. ౧౦. *

హిమగిరివలననుండి గంగవొడమె - నాకంబువలననుండి నారదుండువచ్చె.

ఉండిశబ్దము పరంబగునపుడు వలనకు ద్వితీయాస్థములు ప్రాయికంబుగ నగు ౧౧. *

వనమునుండివచ్చె - వనమందుండివచ్చె - ఊరినుండివచ్చె - ఊరనుండివచ్చె, వనమునుంచి ధనమునుంచి యని యుంచిశబ్దానుప్రయోగంబులుకొందఱు వ్యవహరించెదరుగాని యది సాధుకవిప్రయోగాభావంబుగావని యెఱుంగునది.

కంటెవర్ణకం బన్యాద్యర్థాదియోగజం బగు పంచమికగు. ౧౨. *

రామునికంటె నన్యుండు ధానుష్కుండులేఁడు లోభంబుకంటె నితరంబుదోషంబులేదు ఇచట షష్ఠియు నగు రామునకన్యుండు ధానుష్కుండు లేఁడు అన్యము-ఇతరము - పూర్వము - పరము-ఉత్తరము ఇత్యాదు లన్యాదులు.

కంటెవర్ణకంబు నిర్ధారణపంచమికగు. ౧౩. *

ఎచ్చట నిర్ధార్యమాణంబు జాత్యాదులచే భేదంబు గలిగియుండు నచటం బంచమియగు - ఆపంచమికిం గంటె వర్ణకంబగు నని యర్థము - జానపదులకంటె నాగరులు వివేకులు మానహానికంటె మరణము మేలు.

పట్టివర్ణకంబు హేతువులగుగుణక్రియల కగు. ౧౪. *

జ్ఞానముఁబట్టి ముక్తుండగు నీవువచ్చుటంబట్టి ధన్యుండ నయితి- ఇచట వలనవర్ణకంబునగు- జ్ఞానమువలనముక్తుండగు.

శేషషష్ఠికి యొక్క యు నగు. ౧౫. *

ఇచట శేషసంబంధంగా సంబంధంబు రామునియొక్క గుణములు-
నాయొక్క మిత్రుడు వానియొక్క తమ్ముడు. కునర్ణకంబును గొన్నియె
డల సంబంధంబునందగు. నాకుం దమ్ముడు మీకు నెచ్చెలి

నిర్ధారణషష్ఠికి లోపలునర్ణకంబగు ౧౬ *

జాతి గుణ క్రియా సంజ్ఞల చేత సముదాయంబునుండి యేకదేశం
బునకుం బృథక్కరణంబు నిర్ధారణంబనంబడు - ఎద్దానివలన నిర్ధారణం
బగు నచ్చటిషష్ఠికి లోపలునర్ణకంబగునని యర్థము. మనుష్యులలోపల
క్షత్రియుండు శూరుండు - గోవులలోపల గిడిలి యావులు - అశ్వములలో
పలం బాఱువపువాడు శీఘ్రగామి - ఛాత్రులలోపల మైత్రుండు సమర్థుండు.
ఇట సప్తమియుంగలదు - మనుష్యులయందు క్షత్రియుండు శూరుండు.
ఇత్యాదు లెఱుంగునది.

అధికరణంబునకు సప్తమి యగు. ౧౭. *

అధికరణంబు నాధారంబు - ఔపశ్లేషికంబు వైషయికంబభి
వ్యాపకంబని మూడాధారంబు త్రివిధంబు ఘటమందు జలమున్నది -
మోక్షమం దిచ్ఛగలదు - అన్నింటయుం దీశ్వరుండు గలండు

ఉకారాంత జడంబులకు నర్ణకం బగు ౧౮. *

ఘటంబున జలంబున్నది దేవదత్తునకు మోక్షమున నిచ్ఛగలదు.
విశేష్యంబునకుంబోలె విశేషణంబునకు లింగవిభక్తివచనంబులగు ౧౯.*

నందనసయుండు కృష్ణుండు నాకిడమ్ము - దేవకీపుత్రుహారిసి నుతింతు
నెపుడు-శుభవిధాయుల రామకృష్ణుల భజంతు ఘనసంపద్యను రుక్మిణిం
బ్రస్తుతింతు.

స్త్రీసమంబులగు విశేషణంబులయు ముఖ్యకాంతవిశేషణంబులయు
బహువచనంబున కేకవచనంబు బహుళంబుగా నగు. ౨౦. *

మాటలు పెక్కేల - మాటలు పెక్కు లేల. కులిశధార లుక్కరితం
బయ్యె-కులిశధారలుక్కరితంబు లయ్యె ఇష్టమగు పదార్థములు-ఇష్టము
లగు పదార్థములు.

ఒకానొకచో నొకవిభక్తికి మఱియొక విభక్తియు నగు. ౨౧ *

మైత్రుండు గృహమును వెడలెను- గృహమునుండి యనియర్థము.

వాఁడు వాహనమును దిగెను - వాహనమునుండియని యర్థము - వారు సుఖమున్నారు-సుఖముతోనని యర్థము-ఇత్యాదు లెఱుంగునది.

జడంబు తృతీయాసప్తములకు ద్వితీయ బహుళంబుగానగు. ౨౨. *

రాముఁడు వాలినొక్క కోలఁగూలనేసె - కోలతోననియర్థము. లంకంగలకలంబుపుట్టె-లంకయందని యర్థము. బాహుళకంబుచే నికార్యం బుదంతంబునకు బహుత్వమందె యగు. అర్జునుండు శత్రుసేనలను బాణంబులను గూపుమాపె బాణములచే ననియర్థము మీనంబు జలంబులనుండు - జలంబులందని యర్థము

ఉదంతజడంబుతృతీయకు నవర్ణకంబగు. ౨౩. *

రాముఁ డొక్క బాణంబున వాలింగూలనేసె - బాణముచే నని యర్థము.

జడంబుద్వితీయకుం బ్రథమ బహుళంబుగా నగు. ౨౪. *

వాఁడు పూవులుదెచ్చె - వాఁడుపూవులనుదెచ్చె. ఆకె సొమ్ములు దాల్చె - ఆకెసొమ్ములనుదాల్చె. వాఁడిల్లువెడలె - వాఁడింటినివెడలె. బాహుళకముచేఁ దృతీయాసప్తములకు విధించినద్వితీయకుం బ్రథమ రాదు.

కాలాధ్వములకుం బ్రాయికంబుగాఁ బ్రథమ యగు. ౨౫. *

వాఁడు నిన్నవచ్చె-వీఁడు నేఁడువోయె - మాపునిలువుము - తేపు పొమ్ము వారు క్రోశమునడచిరి వీరామడవోయిరి.

సర్వనామ సంఖ్యాభిధాన తద్విశేష్యంబులయం దెయ్యది ముందు ప్రయోగింపంబడు దానిద్వితీయాదులకుం బ్రథమ బహుళంబుగా నగు. ౨౬. *

అన్నిగుఱ్ఱములకు-అన్నింటికి గుఱ్ఱములకు గుఱ్ఱములన్నింటికి-గుఱ్ఱముల కన్నింటికి-సాహిణులుముగ్గురు. రెండు గుఱ్ఱములకు - రెండింటికి గుఱ్ఱములకు-గుఱ్ఱములు రెండింటికి-గుఱ్ఱములకు రెండింటికి సాహిణులు నలుగురు. లక్షగుఱ్ఱములకు లక్షకు గుఱ్ఱములకు-గుఱ్ఱములు లక్షకు-గుఱ్ఱములకులక్షకు-రవుతులు లక్ష-ఇత్యాదు లెఱుంగునది.

ఒకానొకచో విశేషణంబుల షష్ఠికిం బ్రథమ విభాష నగు. ౨౭ *

సుగుణాభిరాముఁడు రామునకు జోహారు వొనర్చెద-సుగుణాభిరామునకు రామునకు జోహారు వొనర్చెద.

భవత్యర్థవ్యవహితంబు లగు విశేషణంబులకుం బ్రథమ యగు. ౨౮. *

అగు మొదలగునవి భవత్యర్థములు విద్యాశాలియగు పురుషుని సకలజనులు సన్మానింతురు. భూతదయాళు రగుమహాత్ములకు శ్రేయంబు గలుగును. అతిమానుష మత్యద్భుత మతిదుష్కర మయిన కేశవార్జున కృతి.

భవత్యర్థకంబు సన్నిహితవిశేషణంబునకును దానిముందు
విశేషణంబుల కయిపదంబును బహుళంబుగా
ననుప్రయుక్తంబగు. ౨౯. *

అతులుఁడయి యప్రమేయుఁడౌ హరిని గొలుతు.

అయిపదానుప్రయోగంబు లేనిచోఁ దుది విశేషణంబున కేని
విశేషణంబు లన్నింటి కేని మీఁదసముచ్చయార్థంబు విభాషం
బ్రయోగింపం బడు. ౩౦. *

ఆద్యుఁ డప్రమేయుఁడు నగుహరిని గొలుతు. ఆద్యుఁడు నమేయగుణుఁడు నౌహరిని గొలుతు ఆద్యుఁ డప్రమేయుండునగు హరిని గొలుతు.

ధాతుజ విశేషణ వ్యవధానంబు విశేషణంబున లన్నింటి కయి
పదం బనుప్రయుక్తంబగు. ౩౧. *

ఆద్యుఁడయి యప్రమేయుఁడై యఖిలసేవ్యుఁడై యొసంగెడు దేవుని నభినుతింతు ఇచట మఱియుం బ్రయోగవైచిత్ర్యంబు గలదది ప్రయోగంబుల నెఱుంగునది.

భావార్థకాదియోగంబునం గర్తకుం బ్రథమ యగు. ౩౨. *

రాముఁడు వచ్చుట - రాముఁడు రాఁగా లక్ష్మణుఁడు గాంచె-రాముఁడు విల్లందినం ద్రిలోకంబు లాకులంబులగు-రాముఁడు పట్టిన ప్రతిన వారింపం దరంబుగాదు.

ప్రథమాంతంబు లగు యుష్మదస్మద్విశేషణంబుల కేకత్వంబునఁ
వు-ను లును బహుత్వంబున రు-ము-లు నంతాగమంబులు
ప్రాయికంబుగ నగు. ౩౩. *

ఈయాగమంబులు పరంబు లగునపు డుత్వంబున కత్వం బగు. ౩౪. *

నీవు ధన్యుఁడవు-నేను ధన్యుఁడను-మీరు ధన్యులరు - మేము ధన్యులము. ఇకారంబుమీఁది కు-ను-వు - క్రియావిభక్తులయుత్వంబున కిత్వంబగు ననుసూత్రముచేత వునుల కిత్వంబగు. నీవు సుకృతివి-నేను సుకృతిని-ఆర్తిహరుఁడ వౌనినుఁ గొల్తు నంబుజాక్షు. గర్వగిరిష్ఠుండగు నన్ను-మీరలు పెద్దలు - ఇత్యాదులు ప్రాయికగ్రహణముచే రక్షితంబు లయ్యె.

ఆదిశబ్దంబునకు వు సు లు పరంబు లగునపుడు ను సంబో
ధనంబునందును దాన యను నాదేశం బగు. ౩౫

నీవు చిన్నదానవు- నేను చిన్నదానను - ఓ చిన్నదాన

అన్యయుష్మదస్మత్కార్యంబులం దుత్తరోత్తరంబు బలీయంబు. ౩౬

వారును మీరును ధన్యులరు. మీరును మేమును ధన్యులము.

ఏకవాక్యంబునం దొకానొకచో తక్క సర్వపదంబులు క్రమ
నిరపేక్షంబుగం బ్రయోగింపంబడును. ౩౭.

పూర్వమిది పరమిది యనునియమ మపేక్షింపక వాక్యమం దెల్ల పదంబులు దలచినట్లు ప్రయోగింపందగును-ఏని ప్రభృతిశబ్దములు కొన్ని నియమసాపేక్షంబు లయియుండు - గాలిచల్లగావీచెను- వీచెను జల్లగా గాలి చల్లగాగాలివీచెను-వీచెను గాలి చల్లగా-గాలివీచెను జల్లగా-చల్లగా వీచెను గాలి.

ఇది కారకపరిచ్ఛేదము.

---

## సమాసపరిచ్ఛేదము.

సమర్థంబు లగుపదంబు లేకపదం బగుట సమాసంబు. ౧

పృథగ్భూతంబులగు పదంబుల కేకార్థీభావంబు సామర్థ్యంబు. పృథక్ప్రసిద్ధార్థంబులగు పదంబుల కేకార్థంబునందు వృత్తి సామర్థ్యము.

సంస్కృతాచ్ఛిక మిశ్రభేదంబులచే సమాసంబు త్రివిధంబు. ౨

సాంస్కృతికం బని యాచ్ఛికం బని మిశ్రంబని సమాసంబు త్రివిధంబు-అందు సాంస్కృతికంబు సిద్ధం బని సాధ్యంబని ద్వివిధంబు-కేవల సంస్కృతశబ్దంబులసమాసంబుసిద్ధంబనంబడు-రాజాజ్ఞ-తటాకోదకము-

లక్ష్మీవల్లభుఁడు. సంస్కృతసమంబుల సమాసంబు సాధుబునకు బడు-రాజునాజ్ఞ-తటాకంబు నుదకము లక్ష్మీవల్లభుఁడు అచ్చ తెఁ * సమాసం బాచ్ఛికంబనంబడు-తేనియూరువతి చెలువునీను-సిరిచెలువుఁడు. ఉభయంబులు గూడినది మిశ్రంబనంబడు-రాజుమునల-చెలువు నుపక ము-సిరివల్లభుఁడు

తత్పురుషాదులకు లక్షణంబు ప్రాయికంబుగ సంస్కృతో
క్తంబ యగు 3 *

తత్పురుష బహువ్రీహి ద్వంద్వంబులని సమాసంబు లెల్లం ద్రివిధంబులయియుండు-అవి ప్రాయికంబుగా నుత్తరానోభయపదార్థప్రధానంబు లయియుండు-అందుఁ దత్పురుషంబు వ్యధికరణం బని సమానాధికరణంబని ద్వివిధంబు-ద్వితీయాదులకు మీఁదిపదంబుతోడ సమాసంబు వ్యధికరణంబునాఁబడు - నేలతాల్పు - నెలతక్కువవాఁడు - దేవరమేలు - దొంగభయము - రాముని బాణము - మాటనేర్పరి. విశేషణంబునకు విశేష్యంబులోడి సమాసంబు సమానాధికరణంబు నాఁబడు - ఇదియె కర్మధారయంబు నాఁబడు - సరసపుపచనము - తెల్లగుఱ్ఱము - మంచిరాజు, ఇది సంఖ్యాపూర్వంబు ద్విగువునాఁబడు - ముజ్జగములు - ముల్లోకములు. బహువ్రీహి - ముక్కంటి - చలివెలుఁగు ద్వంద్వము - తల్లిదండ్రులు - అన్నదమ్ములు ప్రాయికంబుగా నుడుచే సంస్కృతలక్షణంబుఁ దోఁపరని సమాసంబులగు నని సూచింపంబడియె - దానంజేసి చిగురుఁగేలు - జుంటిమోవి యిత్యాదులయిన యుపమానపూర్వపదకర్మధారయంబులు గ్రాహ్యంబులు ముఖపద్మము - చరణకమలములు - ఇట్టి యుపమానోత్తరపదంబులు గలవుగాని విపరీతంబులు సిద్ధంబులు లేవని యెఱుంగునది సిద్ధంబు సర్వంబు గ్రాహ్యంబు - రాజపురుషుఁడు - నీలోత్పలము - పీతాంబరుఁడు - రామలక్ష్మణులు. కేవలసంస్కృతశబ్దము వికృతిశబ్దముతోడ సమసింపదు - దానంజేసి యనేకమాఱు లల్పదం డిత్యాదులు దుష్టములని తెలియునది

ఆ ఈ ఏ యను సర్వనామంబులు త్రికంబు నాఁబడు ర *
కర్మధారయంబు త్రికస్త్రీసమ ముగంత ధాతుజవిశేషణ పూర్వపదం
బయి యుండు. ౫. *

ందము - ఈదిందము - ఏబ్బందము - వాఁడిమాట - పోఁడి బెడిసపుటకిదము - మడిసెమదశములు. ఈనియమముచే - బల్లిదుఁడు - సుబ్బుఁడు - కావలుఁడు రావణుఁడు - ఇత్యాదుల సమాసంబు లేదు.

స్త్రీసమఘటితంబ యొకానొకండు బహువ్రీహి చూపట్టెడు. ౬. *

ముక్కంటి - వేగంటి - చలివెలుఁగు - వేవెలుఁగు - మోటబరి - ఇత్యాదులు వ్యవహారసిద్ధంబులు గ్రాహ్యంబులు.

ఆచ్ఛికశబ్దంబులతోడ స్త్రీసమంబు ప్రాయికంబుగా ద్వంద్వం బగు. ౭. *

అన్నదమ్ములు - తల్లిదండ్రులు - ఊరునల్లెలు - ఆలుమగలు. మగఁడును బిడ్డలును - పల్లమును గల్లెమును - ఇత్యాదులు సమసింపవని యీ నియమంబున నెఱుంగునది

సర్వశబ్దంబులు సంబంధంబునందుం దచ్ఛబ్దంబులతోడ సమసించు ౮. *

నావాఁడు - నాయది - ఇంటివాఁడు - ఇంటిది - రామునివాఁడు - రామునిది

ధాతుజ విశేషణంబులకు విభక్తి విపరిణమించినప్పుడు తచ్ఛబ్దం బనుప్రయుక్తం బగు. ౯. *

వచ్చినవాఁడు - వచ్చినది - రానివాఁడు - రానియది.

ఎల్లయెడల ధాతుజవిశేషణంబుల కట్టి యనుపదంబు విభాష ననుప్రయుక్తం బగు. ౧౦ *

వచ్చినట్టిరాముఁడు - వచ్చినరాముఁడు - వచ్చినట్టివాఁడు - వచ్చువాఁడు.

యుష్మదస్మదాత్మార్థకంబుల కుత్తరపదంబు పరంబగు నపుడు దుగాగమంబు విభాష నగు. ౧౧. *

నీదుకరుణ - నీకరుణ - నాదునేరిమి - నానేరిమి. తనదుచూపు - తనచూపు

గుణవచనంబులగు నల్లాదులకుం గర్మధారయంబునందు నిగాగమంబు బహుళంబుగా నగు. ౧౨. *

నల్లనిగుఱ్ఱము - నల్లగుఱ్ఱము. నల్ల - తెల్ల - పచ్చ - ఎఱ్ఱ - చామ-టియ్య - కమ్మ - పుల్ల - విన్న - తిన్న - అల్ల. ఇత్యాదులు నల్లాదులు.

ద్విరుక్తం బగుహల్లు పరం బగునపు డాచ్ఛికం బగుదీర్ఘంబునకు
హ్రస్వం బగు. ౧౩. *

త్రికంబుమీఁదియసంయుక్తహల్లునకు ద్విత్వంబుబహుళంబుగానగు.౧౪.

అక్కన్య - ఆకన్య. ఇక్కాలము - ఈకాలము ఎల్లోకము - ఏలోకము. అయ్యశ్వము- ఆయశ్వము బాహుళకముచే సూష్మ రేఫంబులకు ద్విత్వంబు గలుగదు. ఆరూపము - ఈశ్వము.

ఏమంటము - ఆసుకృతి - ఆహాయము.

కృతహ్రస్వంబగుత్రికంబుమీఁది చోటుశబ్దంబు నోత్వంబున
కత్వహ్రస్వంబులు విభాష నగు ౧౫. *

అచ్చోటు - అచ్చటు-అచ్చొటు. ఇచ్చోటు-ఇచ్చటు - ఇచ్చొటు. ఎచ్చోటు - ఎచ్చటు - ఎచ్చొటు వీని ద్విత్వంబునకు నక్ష్యమాణ విధిచేఁ బాహుళకంబుగ లోపంబగు అచటు - అచొటు - ఇచటు - ఇచొటు - ఎచటు - ఎచొటు ముచ్చోటులు - ముచ్చటులు - ముచ్చొటులు- అనురూపంబులు ప్రయోగంబులం గానంబడియెడి.

ఉత్తరపదం బగుచోటుశబ్దము టాకుంమునకు లోపంబు విభాషనగు.౧౬.*

చోటుశబ్దం బొకవిభక్తికంబు గావున గానయుంటమాటుడంబు సప్తమ్యాదేశమయినయకారంబుతో కం బాహుళకంబుగ లోపించునని యర్థము. అచ్చోటనున్నాఁడు. ఒకచోనుండె - ఒకచోటనుండె.

సమానాధికరణం బగుచు త్తరపదంబు పరంబగునప్పుడు మూఁడుశబ్దము
డుజ్వర్ణంబునకు లోపంబును మీఁదిహల్లునకు ద్విత్వంబునగు. ౧౭. *

మూఁడుజగములు-ముజ్జగములు - మూఁడులోకములు - ముల్లోకములు.

ద్విగువున కేకవచనంబు ప్రాయికంబుగా నగు మిశ్రంబునకుఁ గాదు ౧౮ *

ముచ్చిచ్చు- ముక్కారు ముప్పాతిక-ముత్తోవ, ముప్పిధములు.

కొండొకచో సమాసంబులందు నామ్వాది కనుమ్వాదుల
మువర్ణంబులు పుజ్వర్ణంబు లగు. ౧౯ *

నాఁపచెను - పాఁపతేఁటు.కనుపప్పులు - జనుపనార నాము-పాము-ప్రేము - వేము - అమ్ము - ఎమ్ము - ఇవినామ్వాదులు కనుము - ఇనుము ఉనుము- ఎనుము - జనుము - మినుము - ఇత్యాదులు కనుమ్వాదులు.

నిక్కలాదులు యథాప్రయోగంబుగ గ్రాహ్యంబులు. ౨౦. *

నిక్కల - కవ్వడి - పువ్విలుకాఁడు. ఇత్యాదులు.

ఆకారంబున కామ్రేడితంబునకుం వదర్థకంబున కయి యాయి యనుశబ్దంబులు విభాష నగు. ౨౧ *

వక్ష్యమాణవిధిచేత నయి యనుదానికైకారాదేశంబునగు ఆయయికాలము - ఆయాయికాలము - అయ్యయికాలము - అయ్యాయికాలము - ఆయైకాలము - అయ్యైకాలము - ఆయాకాలము - ఆయక్కాలము - అయ్యాకాలము - అయ్యక్కాలము

బహువ్రీహిని సమాసాంత కార్యంబులుం గానంబడియెడి ౨౨. *

ముక్కంటి - కపిలిరాచూలి - నలువ - గట్టువిలుతుఁడు.

బహువ్రీహిని స్త్రీవాచ్యంబగుచో నుపమానంబుమీఁది మేనునకుఁ బోఁడియగు. ౨౩ *

అలరుఁబోఁడి - ననఁబోఁడి - పూఁబోఁడి - విరిఁబోఁడి.

ద్వంద్వంబునందు ఋకారంబునకు రివర్ణంబు విభాష నగు ౨౪. *

మాత్రపితలు - మాతాపితలు - ఇత్యాదులు.

సమాసవిభక్తికి లోపం బగు లట్టునకుఁ గాదు. ౨౫. *

రాముని బాణములు - సరసపువచనములు వేవెలుఁగు - గుణముల ప్రోక.

కర్త్రాదులకుఁ బ్రాధాన్యవివక్షయందు ధాతుజవిశేషణబులు కర్తతోడం బోలె వానితోడ సమసించు. ౨౬. *

రాముఁడు రక్షించిన భృత్యుఁడు- రాముఁడు వాలినేసిన బాణము- రాముఁడు గోవ్రుసిచ్చినవిప్రుఁడు - రాముఁడు వెడలినవనంబు - రాముఁడు వసించిన పర్ణగృహము - రాముఁడు వసించిన చోటు.

ఇది సమాసపరిచ్ఛేదము.

# తద్ధితపరిచ్ఛేదము.

తనవర్ణకంబు త్వార్థంబునందగు. ౧. *

త్వార్థం బనఁగా భావంబు - ప్రకృతి జన్యబోధంబునందుఁ బ్రకారంబు భావంబు. రామునితనము - రాముతనము - మనుమనితనము - సీతతనము - గొప్పతనము - కొంటెతనము - నల్లఁదనము - పుల్లఁదనము.

ఇట విశేషం బుత్సర్గంబునకు విభాషను బాధకం బగు. ౨. *

స్పష్టము.

చిన్నాదులకు ఱికవర్ణకం బగు. ౩. *

చిన్నఱికము - కన్నెఱికము చిన్న - కన్నె - చుట్టము - దొంగ - పేద - మిండ - లంజె - ఇత్యాదులు చిన్నాదులు.

ఉత్వంబున కత్వంబు ఱికము పరంబగునపు డగు. ౪. *

తొత్తఱికము - వెష్టరికము - వెజ్జరికము.

పేర్వాదుల కిమివర్ణకంబగు. ౫ *

పేరిమి - కడిమి. పేరు - కడు - మ్రుచ్చు - మేలు - చెలి - పోఁడి-వాఁడి-వేఁడి ఇత్యాదులు పేర్వాదులు.

నవర్ణకంబు గుణవచనంబు లగు నల్లాదుల కగు. ౬. *

నల్లన - తెల్లన - నల్ల - తెల్ల - పచ్చ - ఎఱ్ఱ - చామ - తియ్య - కమ్మ - పుల్ల - చప్ప - విన్న - తిన్న - అల్ల - ఒయ్య - తిమ్మ - చక్క - ప్రేఁక - ఇత్యాదులు నల్లాదులు.

ఇక వర్ణకం బగ్గలాదుల కగు. ౭. *

అగ్గలిక - ఒప్పిక. అగ్గలము - ఒప్పు.

మగఁటిమ్యాదులు యథాప్రయోగంబుగ గ్రాహ్యంబులు. ౮. *

మగఁటిమి - మగతనము - పేదఱిమి - ఒజ్జనము - కోటరము - కోడంట్రము - కోడంట్రికము - కోడఱికము - కోమలికము - చెలికారము - తెలుపు - ఎఱుపు - పసుపు - నలుపు. ఱికాదులు రానిపక్షమందుఁ దనప్రత్యయం బన్నింటికగు. చిన్నతనము - మ్రుచ్చుఁదనము - నల్లఁదనము - అగ్గలంపుఁదనము - ఒజ్జతనము.

అరమరాదులకు స్వార్థంబునం దికవర్ణకంబగు. ౯. *

అరమరిక - ఆమిక. అరమర - ఆము - అల్లిబల్లి - గండి - నడవడి-

నాడు - నివ్వాళి - పొత్తి - మూన - మెలి - వాలు - ఇత్యాదు లర
మరాదులు.

ఉకవర్ణకంబు చిఱుతాదులకు స్వార్థంబునం దగు. ౧౦. *

చిఱుతుక - నాతుక. చిఱుత - నాతి - నెలఁత - మొలఁత - పడఁతి - మడఁతి - పొలఁతి - వెలఁది - నిప్పు - ఎమ్ము - ఇత్యాదులు చిఱుతాదులు.

కాకత్తియ వర్ణకంబులు పుంస్త్వ స్త్రీత్వంబుల
మతుబర్థంబునం దాటాదుల కగు. ౧౧. *

కాప్రత్యయాంతంబునకు మగాదిగణ గణనంబునం జేసి డుజ్జగు - ఆటకాఁడు - ఆటకత్తియ. ఆట - అడపము - ఎమ్మె - ఓయారము - కటారి - కొల్ల - చెలిమి - చేరువ - చోరన - జట్టి జాజర - జూదము - తిండి తేర - దొడ్డ - నీరు - నేస్తము - బేరము - పగ - విలు - వెచ్చము - సొగసు - ఇత్యాదు లాటాదులు.

కాకత్తియలు కకారంబునకు గకారంబు కొండొకచోఁ గానం బడి
యెడి. ౧౨. *

అందగాఁడు - అందగత్తియ - కొండెగాఁడు - కొండెగత్తియ - బేరగాఁడు - బేరగత్తియ - ఇత్యాదులు.

కాకత్తియలు కొండొకవానికి స్వార్థంబునం జూపట్టెడు. ౧౩. *

చెలికాఁడు - చెలికత్తియ. హెగ్గడికాఁడు - హెగ్గడికత్తియ.

కావర్ణకంబు తిర్యక్కులకుం గానంబడియెడి. ౧౪. *

ఇబ్బందిగాఁడు - ఒంటిగాఁడు - కొమ్ముకాఁడు - పరికాఁడు. ఇత్యాదులు మృగ విశేషవాచకంబులు

అటమటాదులకు మతుబర్థంబునం దీవర్ణకంబు
పుంస్త్వంబునం దగు. ౧౫. *

ఈ ప్రత్యయాంతంబు మగాదిగణంబు. అటమటీఁడు - కమ్మతీఁడు. అటమటము - కమ్మతము - కన్నడము - కొండెము - బొనసము - బూటకము - మందడి - మన్నెము - సుంకము. ఉక్కివంబునకు వలోపంబునగు. ఉక్కీఁడు - ఇత్యాదులు.

ఈప్రత్యయంబు కొన్నింటికి స్వార్థంబునం దగు. ౧౬. *

మొక్కలీఁడు - కల్లరీఁడు.

అరివర్ణకంబు మతుబర్థంబున జాలాదుల కగు. ౧౭. *

జాలరి - ఒఱపరి. జాల - ఒఱపు - కల్ల - చదువు - జూదము - టక్కు - తగవు - తీపు - తెంపు - తెరువు - నేరుపు మతకము - వెరవు - వేఁట - వేఁట - సిగ్గు - సుంకము ఇత్యాదులు

ఇవర్ణకం బోయారాదులకు మతుబర్థంబునం దగు. ౧౮. *

ఓయారి - అక్కసి. ఓయారము - అక్కసము - కడలు - చాగము - జోగము - సన్నకము - తుటారము - బండారము - బిత్తరము - బిటారము - బేహారము - మచ్చరము - మిటారము - విన్నాణము - వెక్కసము - ఇత్యాదులు.

తవర్ణకంబు కులవాచకంబునకు స్త్రీవాచ్యంబగు
నపుడు మతుబర్థంబునం దగు. ౧౯. *

కొలువత చాకిత. కొలువ - చాకి - బోయ - వాని - వ్రే - సాలె - ఇత్యాదులు కులవాచకంబులు.

తవర్ణకంబు పరంబగుచో నాకానాకచో నెత్వంబు చూపట్టెడు ౨౦. *

చెంచెత - మాలెత

యువతి విటీ రజస్వలలు గుబ్బెత మిండత ముట్టుతలు నాఁబడుదురు. ౨౧. *

స్పష్టము.

పగాదులకు బహువచనాంతంబులకు స్త్రీ వాచ్యంబగునపుడు మత్వర్థంబునం దాఁడివర్ణకంబగు. ౨౨. *

పగలాఁడి. పగ - చిన్నె - కులుకు - వన్నె - దొమ్మి - ఎమ్మె. ఇత్యాదులు పగాదులు.

పగాదులకు బహువచనాంతంబులకుఁ బుంస్త్వంబున మతుబర్థం బాకారంబగు ౨౩. *

ఆ ప్రత్యయాంతంబు పగాదిగణంబు. పగలాఁడు - చిన్నెలాఁడు.

ముక్కులోనగువానికిం దదభావద్యోతకం బయి మతుబర్థంబునం దిఁడివర్ణకంబగు. ౨౪. *

ముక్కిఁడి - ముక్కు లేనివాఁడనియర్థము. ముక్కు - వాలు - వెరవు - సిగ్గు. ఇత్యాదులు ప్రయోగంబుల నెఱుంగునది.

మానార్థంబున కేకత్వంబునం దేఁడువర్ణకంబగు. ౨౫. *

తూమేఁడు - ముంతేఁడు - ఎత్తేఁడు - వీసేఁడు - జేనేఁడు - మూరేఁడు - కుండెఁడు గంపెఁడు.

ఏఁడువర్ణకంబు పరంబగునపుడు లివర్ణంబు లోపించును. ౨౬. *

కమికెఁడు. కొడిదెఁడు - దోసెఁడు పిడికెఁడు - పుడిసెఁడు - సందెఁడు.

దఘ్నార్థంబున బంటి కొలఁదు లగు. ౨౭. *

మోఁకాలిబంటి - మోఁకాలికొలఁది. బొమ్ముబంటి - బొమ్ముకొలఁది.

అర్థవిశేషంబుల వర్ణాంతరంబులును మహత్ప్రయోగంబుల నెఱుంగునది. ౨౮. *

* మంటమారి - తిండిపోతు - తాచ్ఛీల్యంబున మారి పోతువర్ణకంబులు. అడప - తాంబూలకరండవాహి. మతుబర్థంబునం దప్రత్యయంబు. పెండ్లము - ఊఢ - పెండ్లిశబ్దంబునకు మతుబర్థంబునం దము ప్రత్యయంబు. ఇత్యాదు లూహ్యంబులు.

ఇది తద్ధితపరిచ్ఛేదము.

## క్రియాపరిచ్ఛేదము.

ధాతువునకు. ౧ *

ఇది యధికారసూత్రంబు - ఇంకనెయ్యది యుపక్రమింపంబడు నయ్యది ధాతువున కగునని యెఱుంగునది.

వర్తమానంబున లట్టగు. ౨. *

వర్తమాన క్రియావృత్తియగు ధాతువునకు లడ్వర్ణకంబగు వర్తమానంబునాఁ బ్రారబ్ధాపరిసమాప్తంబు - అప్పటికి ముగియ కుండునది.

భూతంబున లిట్టగు. ౩. *

భూతక్రియావృత్తియగు ధాతువునకు లిడ్వర్ణకంబగు. భూతంబునా విద్యమానధ్వంసప్రతియోగి - ముందుండి యప్పటికి లేకుండునది.

భావిని లృట్టగు. ౪. *

భావిక్రియావృత్తియగు ధాతువునకు లృడ్వర్ణకం బగు-భావి నావిద్యమానప్రాగభావప్రతియోగి - అప్పటికిఁ బుట్టకుండునది.

తద్ధర్మాదులందు లాట్టగు. ౫. *

తద్ధర్మాదిక్రియావృత్తియగు ధాతువునకు లాడ్వర్ణకంబగు.తచ్ఛీల సంభావనా సంప్రశ్న నాతత్య వర్తమాన భావ్యాశీరాదు లాదిపదగ్రాహ్యంబులు.

ఆశీశ్శాప సంప్రార్థన విధులందు లూట్టగు. ౬. *

ఆశీరాదులందు ధాతువునకు లూడ్వర్ణకంబగు.

వ్యతిరేకంబున లజియగు ౭. *

వ్యతిరేకవిశిష్టక్రియావృత్తియగు ధాతువునకు లజివర్ణకంబగు.

లకారంబునకు డుజువురును ముఙ్ఞగు. ౮. *

లడాది లకారంబులం దొక్కొక్కటికి డుజాదులాదేశంబు లగు. ఇందు ఞకారంబు ప్రత్యాహారార్థంబు

అందు వరుసను రెండేసి ప్రధమమధ్యమోత్తమంబు లనంబడు. ౯. *

డుజ్ - రు - ప్రధమము. వు - రు - మధ్యమము. ను - ము - ఉత్తమము

వానిలో రుములు బహువచనంబులు- పెఱలేకవచనంబులు. ౧౦. *

నామయుష్మదస్మదర్థంబులందుం బ్రథమమధ్యమోత్తమంబు లగు.౧౧. *

లేమహాదర్థంబునందు డుజ్రులకు దువులగు నున్నాను

బంధంబుమీఁద దివి యగు. ౧౨. *

ఉదంతంబునకు లట్టుపరంబగునపు డున్నానుబంధం బగు. ౧౩. *

ఉదంతంబయిన ధాతువునకు లట్టు పరంబగునపుడు-ఉన్న-అనుశబ్దంబను ప్రయుక్తంబగు

ఉన్నశబ్దంబు పరంబగునపుడు మవర్ణకం బగు. ౧౪. *

ఇవీతరం బగుడుఙు పరంబగునపు డున్నానుబంధంబునకు దీర్ఘంబగు ౧౫.

ప్రధమము. వాఁడువండుచున్నాఁడు - వారు వండుచున్నారు - అది వండుచున్నది-అవి వండుచున్నవి. మధ్యమము. నీవు వండుచున్నావు- మీరు వండుచున్నారు. ఉత్తమము. నేనువండుచున్నాను- మేము వండుచున్నాము.

లిఙ్లోట్టుల డుజ్జున కెను నువర్ణంబు లగు. ౧౬. *

లిడాదేశంబగు డుజ్జునకు - ఎను - అనునదియు - లాడాదేశంబగు డుజ్జునకు - ను - అనునదియు నాదేశంబు లగు.

భూతంబునం దిగాగమం బగు ౧౭. *

భూతార్థవృత్తియగు ధాతువున కిగాగమం బగు.

లిట్టువుఙ్ఘు పరంబగునపుడు తినర్థకంబగు. ౧౮ *

ఇకారంబుమీఁది కు ను వు క్రియావిభక్తుల యనుసూత్రముచే రుఞునకిత్వంబు- ప్ర. వండెను-వండిరి. మ. వండితివి-వండితిరి. ఉ వండితిని-వండితిమి.

కలజ్యనుబంధంబు ల్భృట్టుపరం బగునపు డగు. ౧౯. *

ల్భృట్టుపరం బగునపుడు ధాతువునకు - కలజ్ - అనునది యను ప్రయుక్తంబగు.

జీత్తుపరం బగునపుడుత్వంబున కత్వంబగు ౨౦ *

జీత్తుపరం బగునపుడు ధాతువునుత్వంబున కత్వం బగు-

కలజీ పడుడులు పరంబు లగునపుడు నుగాగమం బగు. ౨౧ *

ద్రుతకార్యంబు, ప్ర వండఁగలఁడు - వండఁగలరు. వండఁగలదు - వండఁగలవు. మ. వండఁగలవు - వండఁగలరు. ఉ వండఁగలను - వండఁగలము.

లాట్టుఘ్ఞుపరంబగునపుడు దుగాగమం బగు ౨౨. *

ప్ర. వండును - వండుదురు. మ. వండుదువు - వండుదురు. ఉ వండుదును - వండుదుము. లాడర్థంబులయం దోలినుదాహరణంబులు వక్కాణించెద. తద్ధర్మంబు - కులాలుఁడు కుండలు చేయును. తచ్ఛీలంబు - జ్వలనజ్వాలంబు లుష్ణం బెగయును సంభావన - ఇప్పుడు వాఁడింట నుండును. సంప్రశ్నము. ఉందునా పోదునా. సాతత్యము - సర్వంబునం దీశ్వరుఁ డుండును. సర్వంబీశ్వరునియందుండును. వర్తమానంబు- మేననిప్పుడుం బులకలు వొడమెడును పక్ష్యమాణవిధిచేఁ బ్రాయికంబుగ వర్తమానంబునం దెడు గాద్యాగమంబులు లగు. భావి - నాఁడు తేపు వచ్చును. ఆశీస్సు - శుభంబగును. పచ్యర్థంబుల కొకానొకచో భూతంబున లట్టు గానంబడియెడును.

లోట్పురుషులు పరంబగునపు డెదగాగమంబును బ్రథమానువర్ణకంబు పరం బగునపు డెదగెడి గాగమంబులును బహుళంబుగా నగు. ౨౩. *

ప్ర. వండెదను వండెడిని, మ వండెదరు-వండెదవు. ఉ. వండెదను-వండెదము.

లిఙ్లోట్టుల వకారంబునకు లోపంబు విభాష నగు ౨౪. *

వండితి-వండితివి. వండుదు-వండుదువు. వండెదు - వండెదవు.

తిర్యగ్జడంబులు వాచ్యంబు లగునపుడు లిఙ్లోట్టుల ప్రథమ బహువచనంబున కేకవచనం బగు ౨౫. *

చిలుకలు పలికెను-చిలుకలు పలుకును - చిలుకలు పలికెడును. మేఘములు గర్జిల్లెను-మేఘములు గర్జిల్లును - మేఘములు గర్జిల్లెడును.

లూట్పురుషున కెడు త వర్ణంబులు ద్రుతాంతంబు లగు. ౨౬. *

ఆశీస్సు - మీకు మేలుగలిగెడును - మీకు మేలుగలుగుతను. శాపంబు-నీకు రాక్షసత్వంబు గలిగెడును - నీకు రాక్షసత్వంబు గలుగుతను. సంప్రార్థనంబు - హరినను౯ గృపఁగాంచెడును - హరినను౯ గృపగాంచుతను.

విధియందు లూట్టునకు మాఱుగా నదియనుతచ్ఛబ్దంబును ముందు నుగాగమంబు నగు ౨౭ *

మైత్రుండు నానిర్దిష్టకార్యంబు చేయునది. వానికి నీవు బాసటమయి యుండునది.

ఎడు తలద్రుతంబున కచ్చు పరంబగునపుడు మకారం బగు. ౨౮. *

నీకు మేలుగలిగెడునుని యెను నీకు మేలుగలుగుతమనియెను.

లూణ్మధ్యమ పురుషలకు ముడుఙ్లులగు. ౨౯. *

ఆశీస్సు. దీర్ఘాయుష్మనగుము - దీర్ఘాయులరగుఁడు. శాపంబు-రాక్షసుఁడవగుము - రాక్షసులరగుఁడు సంప్రార్థనంబు-నన్ను రక్షింపుము - నన్నురక్షింపుఁడు. విధి. నాచెప్పినపనిచేయుము - నాచెప్పినపని చేయుఁడు.

ఉభయప్రార్థనంబున దుగాగమంబున కత్వంబగు. ౩౦. *

మనము వండుదము.

జేత్తుపరంబగునపు డుత్వంబున కత్వంబగునను సూత్రముచే లజిపరంబగునపు డత్వంబు. ప్ర. వండఁడు - వండరు. వండదు వండవు. మ. వండవు - వండరు. ఉ. వండను-వండము.

మధ్యమ ముదుఙ్ములు ముఙ్మునాఁబడు. ౩౧. *

వ్యతిరేకంబున ముఙ్ము పరంబగునపుడు కుఱియగు. ౩౨. *

నీవువండకుము - మీరువండకుఁడు.

సంప్రార్థనంబుల ముఙ్మున కదాదులు విభాష ననుప్రయుక్తంబు లగు. ౩౩ *

వండుము-వండుమా - వండుమి-వండుమీ - వండుఁడ-వండుఁడా -. వండుఁడి - వండుఁడీ. అ - ఆ - ఇ - ఈ - ఎ - ఏ - ఒ- ఓ - అమ్మ - అయ్య ఇత్యాదులదాదులు.

ఎదాదు లనుప్రయుక్తంబు లగునపుడు ముఙ్మునకు వుఱి రుఱి యగు. ౩౪.*

వినవె - వినవే - వినరె - వినరే - వినకువె - వినకువే - వినకురె- వినకురే.

టవర్ణకంబు భావంబునం దగు ౩౫. *

భావంబనఁగా ధాత్వర్థంబు-వండుట - వండుట-వినుట-కనుట.

కజీవర్ణకంబు పురార్థయోగంబున విభాషను భావంబునం దగు. ౩౬ *

వండక మునుపు - వండుటకుమునుపు-చేయక మునుపు-చేయుటకు మునుపు. మునుపు - ముందు - మున్ను - తొల్లి.

వ్యతిరేకభావంబున మిఱియగు. ౩౭. *

వ్యతిరేకవిశిష్టక్రియాభిధాయిధాతువునకు మిఱియగు. వండమి- వండమి.

సమానాశ్రయంబులం బూర్వకాలంబునం దివర్ణకంబగు ౩౮. *

ఏకాశ్రయంబులగు క్రియలలోపల నెయ్యది పూర్వకాలికంబగుం దద్వాచియగు ధాతువున నవర్ణకంబగు. ఇదియె క్త్వార్థంబు నాఁబడు. వండి - వండి-విని - కని సమానకర్తృకంబులనక సమానాశ్రయంబులనుటంజేసి చైత్రునిచేత మైత్రుండు కొట్టంబడి మడిసె నిత్యాది సిద్ధంబయ్యె.

కజీవ్యతిరేకక్త్వార్థంబునం దగు. ౩౯ *

వండక-వండక-కొట్టక-తిట్టక.

తుమర్థ భావలక్షణంబులందు నుఱి యగు. ౪౦ *

భావలక్షణంబు నా నన్యక్రియకు లక్షణభూతం బగుక్రియ. తుమర్థంబందునుభావలక్షణంబునందును ధాతువునకు నుఱివర్ణకంబగు. తుమ

ర్థంబు - చైత్రుఁడు వండఁ బోయెను. పాకక్రియార్థము పోయెనని యర్థము. భావలక్షణము-చైత్రుండు వండ నతిథి వచ్చెను. ఇచట వంట లక్షణము-వచ్చుట లక్ష్యము.

చేదర్థంబునందు వృత్తంబగు భావలక్షణంబునందు నవర్ణకంబు ద్రుతాంతం బగు. ౭౧. *

వానలు గురిసినం బంటలు పండును. వాఁడు రమ్మనినఁ బోయితిని.

ఆనంతర్యంబున డువర్ణకంబు ద్రుతాంతంబగు ౭౨ *

జాబిలి తోఁచుడుం గువలయంబులు వికసిల్లె.

చువర్ణకంబు ద్రుతాంతంబు క్రియాన్వయంబున శత్రర్థంబునందగు ౭౩.*

చూచుచుం బోవుచున్నాఁడు చూచుచుం బోయెను - చూచు చుం బోవఁగలఁడు.

తృవర్ణకార్థంబునం దెడి యెడువన్నియు లగు. ౭౪. *

ప్రహరించెడి వాఁడు-ప్రహరించెడు వాఁడు ప్రహర్తయనియర్థము.

వానికి లోపంబు బహుళంబుగా నగు. ౭౫. *

ప్రహరించు వాఁడు - ప్రహర్తయని యర్థము.

ఉన్న కలజి నవర్ణకంబులు భవద్భావిశత్రర్థంబులం దగు. ౭౬. *

ఉన్నవర్ణకంబు వర్తమానార్థక శత్రర్థంబునం దగు-కలవర్ణకంబు భవిష్యదర్థక శత్రర్థంబునం దగు - నవర్ణకం బుక్తార్థంబునం దగు - ఇవి సత్వాభిధానంబునం దగుననియెఱుంగునది - సుబంతవాచ్యంబు సత్వంబునాఁబడు - వండుచున్న వాఁడు-వండఁగలవాఁడు - వండిన వాఁడు.

వ్యతిరేక తృవర్ణకార్థంబున నిజి యగు. ౭౭. *

వండనివాఁడు ఎడిప్రభృతివర్ణకాంతంబు లేఘను ధాతుజవిశేషణంబు లని ప్రాచీనులు వ్యవహరింతురు.

లకారాదులు సకర్మకంబునకుం గర్తృకర్మకంబులందును లాఁతికిం గర్తయందు నగు ౭౮. *

సకర్మకంబు నాఁ గర్మాకాంక్షోత్థాపకంబు-అకర్మంబు నాఁ గర్మా కాంక్షానుత్థాపకంబు.

పడుఁజ్యనుబంధంబు కర్మంబునం దగు ౭౯. *

కొట్టఁబడుచున్నాఁడు - కొట్టఁబడుచున్నది - కొట్టఁబడుట - కొట్టఁ బడనివాఁడు.

గురువిరహితంబు లయి యయాంతంబు లయిన యేకస్వర ద్విస్వరంబుల యించుగ్వక్రంబుల కియుడాగమంబు విభాషనగు. ౪౦. *

ఏకస్వర ధాతు ద్విస్వరధాతువులమీఁది యించుగ్వక్రంబుల కియుడాగమంబు విభాషనగు - గురుమంతం బగు ధాతువునకును యాంతం బగు ధాతువునకును మీఁది యించుగ్వక్రంబుల కియుడాగమంబు రాదు. భుజ్ - ఇయ్ - ఇంచు - భుజియించు - పక్షంబున - భుజించు. గుణ - ఇయ్ - ఇంచు - గుణియించు - గుణించు - ఇంచుగ్వ్యవధానంబునంజేసి సంస్కృత ధాతువులు వక్రఎరకంబులు లేవని యెఱుఁగునది. యాచ్ - అర్థ - ఇత్యాదులు గురుమంతంబులు. వ్యయ-ఇదియాంతము- యాచించు - అర్థించు-వ్యయించు -జి-ఇంచు-అనుచో నిత్యంబగుటంజేసి యయుగాగమంబు రాఁగా యాంతంబగుటంజేసి యయుడాగమంబు లేదని యెఱుంగునది. కృతాకృతప్రసంగి నిత్యంబునాఁబడు. నగు-ఇయ్- ఇంచు - నగియించు - నగించు. నగు - ఇయ్ - ఎను - నగియెను - నగెను. పడు - ఇయ్ - ఎను - పడియెను - పడెను - ఇత్యాదు లెఱుంగునది.

పడ్వాదుల నలఘువర్ణకంబున కత్వంబును గషహాల్లునకు ద్విత్వంబును విభాష నగు. ౪౧. *

పడ్డ - పడిన - పడ్డెను - పడినను. పడు - ఇడు - చెడు - తగు - అను - కను - కొను - తిను - మను - విను - చను - ఇవి పడ్వాదులు.

క్రియాఫలంబు కర్తృగామియగుచోఁ గొను ధాతు వనుప్రయుక్తం బగు. ౪౨. *

ఇదియె యాత్మనేపదార్థంబని వ్యవహరింతురు - వండుకొనుచున్నాఁడు.

కొనుధాతువు పరంబగునపు డిగాగమంబు బహుళంబుగా నగు. ౪౩. *

వండికొనియె - వండుకొనియె బహుళంబనుటచే యాంతంబునకు నిత్యంబు - చేసికొనియె.

ఇకారవక్రంబు లుక్తంబులందలివి పరంబులగుచో యాకు సకారం బగు. ౪౪. *

చేయు - చేసిరి - చేసి - చేసికొను - చేసెను-చేసెడిని - ఇత్యాదు లెఱుంగునది.

చువర్ణకంబు పరంబగునపు డన్నాద్యాదుల కుత్వలోపంబేని నుస్థానంబున బిందు వేని విభాష నగు. ౫౫. *

అన్చున్నాఁడు - అంచున్నాఁడు - అనుచున్నాఁడు - అన్చును - అంచును - అనుచును. అను - కను - కొను - తిను - మను - విను - ఇవి యన్నాదులు

ఉన్నశబ్దంబు పరంబగు నపు డుండు ధాతువునకు లోపం బగు. ౫౬. *

ప్ర. ఉన్నాఁడు - ఉన్నారు - ఉన్నది - ఉన్నవి మ. ఉన్నావు - ఉన్నారు. ఉ. ఉన్నాను - ఉన్నాము. ఉన్న వాఁడు.

చేదాద్యర్థనాంతంబయిన యుండు కున్నాదేశంబువిభాష నగు ౫౭. *

ఉన్నను - ఉండినను.

తి దు ట లు పరంబులగునపు డన్నాదుల నుస్థానంబున నున్నయు నుండు డులోపంబును విభాష నగు. ౫౮. *

అందురు - అంట - ఉందురు - ఉంట. పక్షంబున - అనుదురు - అనుట - ఉండుదురు - ఉండుట - ఇత్యాది.

ఇట బిందువుమీఁది తకారంబునకు నిత్యనైకల్పికంబులయి టడ లగు. ౫౯. *

అంటివి - అనితివి - అండురు - అందురు ఉంటివి - ఉండితివి - ఉండరు - ఉందురు.

ముజ్జుపరంబగునపుడు కొశబ్దంబు కొనునకు బహుళంబుగా నగు. ౬౦. *

బహుళంబనుటచే దీనికి నొకానొకచో నతిచారంబని యెఱుంగునది.

ముజ్జుపరంబగునపుడు దీర్ఘంబునకు హ్రస్వంబును మువర్ణకంబునకు మాముడియు నగు. ౬౧. *

కొమ్ము - కొనుము - కొండు - కొనుఁడు.

రువర్ణకంబు పరంబగు నపుడు నున్నమీఁది తదాదుల యుత్వంబునకు లోపంబు విభాష నగు. ౬౨. *

పోషింత్రు - పోషింతురు-కొండ్రు-కొందురు-కొండ్రు-కొండరు.

సంస్కృతంబున కంగలాదుల కించు క్కగు ౬౩. *

సంస్కృత ధాతువుల కంగిలాదుల కించుగాగమంబగు పచించు-వచించు - త్యజించు - భజించు అంగిలించు అంగల - అడక - అరగ - ఆవుల - ఉంక - ఉగ్గడ - ఓసర - కార్ - గాల - జాడ - తిలక - తులక - పంక - పరిక - పలప - అప్ప - ఒప్ప - ఆల - ఇత్యాదు లంగలాదులు.

ఇ ఉ ఋల కించుక్కు పరంబగునపు డయుగవు గరుక్కులగు. ౬౮. *

జి - జయించు. నీ - నయించు. ద్రు - ద్రవించు. లూ - లవించు. ధృ - ధరించు తౄ - తరించు.

నిర్జినామంబుల కయుగాగమంబు గలుగదు. ౬౯. *

నిర్జికి నామధాతువుల కయు గాగమంబు గలుగదు. నిర్జించు - నుతించు-స్తుతించు. ఈ జ్ఞాపకంబుచేతనే నామంబులకు ధాతుత్వవివక్షయుం డించుగాగమంబగునని యెఱుంగునది. శయనించు - పయనించు.

సంస్కృతంబునకు లఘూపధంబున కించుక్కు పరంబగునపుడు గుణం బగు ౭౦ *

అ ఏ - ఓ - ఈ మూఁడును గుణంబులు నాఁబడు - ఋస్థానికం బగుగుణంబు రపరంబయియుండు. సంస్కృత ధాతూపధలకు-ఇ-ఉ-ఋ-అనువానికి సారిదిని-ఏ-ఓ-అర్-అనునవి యించుక్కుపరంబగునపు డగు నని యెఱుంగునది -ఛిద్-ఛేదించు-భిద్-భేదించు-ఘుష్ - ఘోషించు-పుష్-పోషించు-వృష్-వర్షించు-హృష్-హర్షించు.

స్పృశికి గుణంబు విభాష నగు. ౭౧. *

స్పర్శించు-స్పృశించు.

లిఖ భుజ రుచ కృశం బులకు గుణంబు లేదు. ౭౨. *

లిఖించు-భుజించు-రుచించు-కృశించు రుచధాతువునకు గుణంబు లేదని యొకండు వక్కాణించె నది గ్రాహ్యంబుగాదు.

సృజికి నిర్మితిని గుణంబు లేదు. ౭౩. *

చతుర్ముఖుండు ప్రజలను సృజించె అతండు విషయంబుల విసర్జించె.

సర్వంబునకుం బ్రేరణంబునం దించుక్కగు. ౭౪. *

పచింపించు-వచింపించు-ఆవులింపించు-వండించు-పండించు.

రంజాదుల యించు క్చకారంబునకు సబిందుకంబున కప్రేరణంబున ద్విత్వ లకారం బగు. ౭౫. *

రంజిల్లు-భాసిల్లు-వర్ధిల్లు-విలసిల్లు - రాజిల్లు. ఈయాదేశయోగం బున భిదాదు లకర్మకంబులగు. భేదిల్లు-కంపిల్లు సంధిల్లు.

ఇంచుక్కు పరంబగునపుడు రంజాదుల యించుక్కునకు లోపం బగు. ౭౬. *

లాదేశంబున కపవాదంబు రంజించు-భేదించు సంధించు
చుగాగమంబాచ్ఛికంబున కసంయుక్తనలపరాంతంబునకుం
బ్రేరణంబున బహుళంబుగా నగు 23. *

పూను పూనుచు-పూనించు. తేలు తేలుచు తేలించు మగుడు-మగుడుచు-మగిడించు. కుదురు-కుదురుచు కుదిరించు విను-వినుచు-వక్ష్యమాణంబు పుగాగమంబు- వినిపించు. బాహుళకంబుచేఁ గొన్నింటికిఁ జుగాగమంబు లేదు-అను-అనిపించు-తిను-తినిపించు కను-కనిపించు-దీని యత్వంబునకు దీర్ఘంబునగు-కానిపించు

అట్లు పుగాగమంబును మాన్వాదులకగు. 24. *

మాను-మానుపు-మానుచు. మను-మనుపు-మనుచు. బాహుళకంబున దీని కించుక్కు లేదు

చుక్పూర్వంబులు పరంబు లగునపు డిత్వంబున కుత్వం బగు 25. *

అట్లు చుక్పుగాగమంబు లఙంగాద్యాది మాయ్యాదులకగు నగుచో
వానికపవ్రాలు లోపించు. 26. *

అడఁగు-అడఁచు-అడఁగించు మాయు - మాపు - మాయించు. అడఁగు-కరఁగు-కలఁగు-నలఁగు-ఇత్యాదుల ఙంగాద్యాదులు మాయు-ఉడుగు-కడచు-కుడుచు-బిగియు ఇత్యాదులు మాయ్యాదులు ఆఁగు ప్రభృతు లుభయగణంబులు. బాహుళకంబునం జేసి కొన్నింటి కించుక్పుక్పుగాగమంబులు మాఁడును గొన్నింటి కందు యథాసంభవముగా రెండును గొన్నింటి కొక్కటియు నగునని యెఱుంగునది. ఆఁగు-ఆఁచు-ఆఁపు-ఆఁగించు. రేఁగు-రేఁచు-రేఁపు-రేఁగించు. పాయు-పాచు - పాపు విఱుగు-విఱుచు. చూచు-చూపు నేరుచు-నేరుపు మేయు-మేపు లేచు-లేపు. కలియు-కలుపు. తడియు-తడుపు. తెలియు-తెలుపు ఇత్యాదు లెఱుంగునది.

ఇంచుక్పుక్పుగాగమంబులు పరంబు లగునపు డాగమాదేశలోపం
బులు పెక్కు తెఱంగులం గానంబడియెడి 27. *

అగు కావించు. వచ్చు-రావించు-రప్పించు విన్నపము-విన్నవించు. మోఁకాలు-మోఁకరించు. కేక-కేకరించు పలవ-పలవరించు-పలవించు. ఆలు-ఆలకించు-ఆలించు. ప్రక్క-ప్రక్కలించు. నోచ్చు-నోంచు-నోప్పించు. ఉండు-ఉనుచు-ఉంచు. డిగు-డించు-డిగించు. పెరుగు-పెరుచుఁ

పెంచు తునుఁగు-త్రుంచు. మునుఁగు-ముంచు-మునుచు. మొగుడు-మొగుడుచు-మొగుచు- మోడుచు-మొగిడించు. చొచ్చు-చొనుపు-చొప్పించు. చినుఁగు-చించు-చింపు. త్రెగు-త్రెంచు - త్రెంపు తిరుగు - త్రిప్పు-చచ్చు-చంపు.నిలుచు-నిలునరించు-నిలుపు.కొను కొలుపు. పోవు-పుచ్చు. పనుచు-పంచు-పనుపు-పంపు అనుచు- అంచు - అనుపు - అంపు. అనుప్రయుక్తంబగు పోవునకుం బుచ్చుమాత్రంబగు - మోసపోవు - మోసపుచ్చు ఇత్యాదు లెఱుంగునది.

అనాదుల కించుక్కు పరం బగునపుడు పుగాగమం బగు మానునకు విభాష నగు. ౭౮. *

అనిపించు. అను-కను-తిను-విను. మానిపించు-మానించు.

అడ్డాదులకించుక్కుపరంబగునపుడు గుగాగమం బగు నప్పాదులకు విభాష నగు ౭౯. *

అడ్డము అడ్డగించు. అడ్డము-ఓర-చిత్తము-పంతము-పెల్ల - బీర. మట్టము-మేళము ఇత్యాదులడ్డాదులు. అప్పు-అప్పగించు-అప్పించు. అప్పు-ఒప్పు-పల్లము-కోపము ఇవి యప్పాదులు.

ఆడోడుకూడుల డకారంబునకుం జుక్కు పరం బగునపుడు రేఫంబగు. ౮౦.

ఆడు-ఆరుచు-ఆడించు. ఓడు-ఓరుచు-ఓడించు. కూడు-కూరుచు-కూడించు.

చెడునకుం జుక్పుగాగమంబులునుఁడా కలఘురేఫంబు నగు. ౮౧. *

చెఱుచు-చెఱుపు

పండునకుఁజుక్కును డా కలఘు రేఫంబు నగు. ౮౨. *

పఱుచు.

శబ్దపల్లవంబగు పడున కించుక్కు విభాష నగు నగుచో డాకు లఘు రేఫం బగు. ౮౩. *

వెలువడు- వెలువరించు- వెలువఱుచు. చొప్పడు- చొప్పరించు- చొప్పఱుచు.

ప్రేరణంబునం దించుక్కు మీఁద నించుక్కు లేదు. ౮౪. *

ఇటనుటం జేసి ప్రేరణార్థంబయిన యితరాగమంబుమీఁదం బ్రేరణార్థం చుగాగమం బగునని యెఱుంగునది నొచ్చు-నొంచు-నొంపించు. చచ్చు-చంపు-చంపించు.

ఇత్వంబుగాని యెత్వంబుగాని కూడుచో ననాద్యంబయిన యుత్వంబున కిత్వంబగు. ౮౫. *

నిగుడు-నిగిడి-నిగిడె; మగుడు-మగిడి-మగిడె: ఉడుగు-ఉడిగి-ఉడిగె; మునుఁగు-మునిఁగి-మునిఁగె.

ముజ్జేత్తులు ముత్తు నాఁబడు. ౮౬. *

ప్రేరణేంచుక్కు పరం బగునపుడు పకారంబుచకారంబున కగు. ౮౭. *

పచించు - పచింపించు. వచించు - వచింపించు. పిలుచు - పిలిపించు. వలచు - వలపించు పత్వంబు హెచ్చునకుం గలుగదు, మెచ్చునకు విభాష నగు. హెచ్చించు - మెప్పించు - మెచ్చించు.

ఆగమాన్యచకారంబుల కద్విరుక్తంబులకు ముత్తుపరం బగునపుడు పవలగు. ౮౮ *

ఆగమంబు - పచింపఁడు - పచింపుము అడఁపఁడు - అడఁపుము. అన్యము - పిలువఁడు - పిలువుము

ఖండబిందువుమీఁది సిద్ధచకారంబునకు ముత్తు పరం బగునపుడు పకారంబు ప్రాయికంబుగ నగు ౮౯ *

తలఁపక - త్రేఁపక-తోఁపక. ఏఁచునకు వైభాషికంబు-ఏఁపక-ఏఁచక. నోఁచునకుంగలుగదు-నోఁచక.

ఆగను చకారంబునకు నెఱసున్నమీఁదిదానికి దుక్కుపరం బగునపుడు పకారంబు విభాష నగు ౯౦. *

ఆకర్ణింపుదురు-దంపుదురు-చింపుదురు పత్వంబురానిపక్షంబున వక్ష్యమాణతాదేశంబు. ఆకర్ణింతురు.దంతురు-చింతురు.

అగు వచ్చు చొచ్చు చూచులకు ముత్తుపరం బగునపుడు కా రా చొరు చూడులగు ౯౧. *

అగు-కాఁడు-కమ్ము. వచ్చు-రాఁడు-రమ్ము.చొచ్చు-చొరఁడు-చొరుము చూచు-చూడఁడు చూడుము.

ఇచ్చునకు సర్వంబున కీయగు. ౯౨. *

ఇచ్చు - ఈఁడు - ఇమ్ము ఈయ యనునాదేశంబు నొకానొకచోఁ గానంబడియెడి; బలిమినీయనిభూమివలయపతుల.

తే తేరులు తెచ్చున కగు. ౯౩ *

తెచ్చు-తేఁడు-తేరఁడు-తెమ్ము-తేరుము.

చావు నోవులు చచ్చునొచ్చుల కగు. ౯౪. *

చచ్చు-చావఁడు - చావుము. నొచ్చు - నోవఁడు - నోవుము. వక్ష్యమాణంబు ద్విత్వంబు-నొవ్వఁడు

జీత్తుపరం బగునపుడు వాని వువర్ణంబు విభాషను లోపించు. ౯౫ *

చాక - చావక - చాకుము - చావకుము. నోక - నోవక - నోకుము-నోవకుము

అగున కను కనులకు ముజీత్తులు పరంబులగునపుడు కానా కానలు విభాష నగు. ౯౬ *

అపదాద్యసూత్రముచేఁ గాకు వకారంబు-వక్ష్యమాణం బౌత్వం బు. కమ్ము-అగుము - అవుము - ఔము. కండు - అగుఁడు - అవుఁడు-ఔఁడు. నాఁడు అనఁడు కానఁడు - కనఁడు.

నేయుచునకు లిజ్ణాట్టులు ముత్తుం బగునపుడు యుచులకు లోపంబు బహుళంబుగా నగు. ౯౭ *

నేచెను - నేరిచెను, నేతురు - నేయుదురు. నేరఁడు-నేయఁడు.

పోవునకు దుమ్ములు ముజ్ఞులంబు లగునపుడు వులోపంబుం బొదిపవలును విభాష నగు ౯౮ *

పోదురు-పోవుదురు. పోఁడు పోవఁడు. పోవుము - పొమ్ము-పదము-పొమ్ము

అగుపోవుల కవర్ణాల కిద్వ క్రంబులు పరంబు లగునపుడు యకారం బగు. ౯౯ *

వక్ష్యమాణం బైత్వంబు అయి ఏ అయిరి-ఐరి. పోయి-పోయిరి. పోయెను-పోయెదును

అగునకు ఏత్వంబు గూడుచో ద్విత్వంబగు. ౧౦౦. *

వక్ష్యమాణంబు ద్విత్వంబు - ఆయెను - అయ్యెను- ఆయెదును-అయ్యెదును.

పలుచు మొదలగువానికి ముత్తు పరం బగునపుడు కవర్ణాయుబహుళంబుగ లోపించు ౧౦౧. *

పిలుఁడు పలువఁడు - పిలుము- పిలువుము లేచునకు ముజ్ఞుపరం బగునపుడు చులోపంబగు - లెమ్ము లెండు. పలుచు - నిలుచు-తలఁగు-ఇత్యాదులు.

లాంతిచోసహితము కాదేశాదులు కానంబడియెడి. ౧౦౨ *

కావుతను - కాతను అగుట - కావుట. అగుదును - కావుదును. కానను-కావునను. అనుదును-అనవుదును-నావుదును - ఇత్యాదు లెఱుంగునది.

ఆచ్ఛికంబులం దగు యవులకు వకారాదేశంబులు బహుళంబుగా నగు ౧౦౩ *

అయిదు - ఐదు. అయిరేని - ఐరేని. అవుదు - ఔదు. గవుసెన - గౌసెన.

కలుగున కర్త్రర్థంబునందు లట్టు పరం బగు నప్పుడు కలయగు. ౧౦౪. *

ప్ర. కలఁడు - కలరు - కలదు - కలవు - యు కలవు - కలరు ఉ. కలను-కలము.

తర్థంబునం గలాదేశంబు విభాష నగు ౧౦౫ *

ఎడియెడులకు లోపం బగు నిత్యంబు కలవాఁడు కలుగువాఁడు.

అస్త్యర్థంబునకు లజ్ మికిని పడి స్థితంబులు పరంబు లగునపుడు లే యగు. ౧౦౬. *

ప్ర. లేఁడు - లేరు - లేదు - లేవు ను. మ. లేవు, ఉ. లేను- లేము. లేమి- లేక- లేని- లేనిది.

వ్యతిరేకంబునందు వలచున కొల్లు విభాష నగు. ౧౦౭. *

ప్ర. ఒల్లఁడు-ఒల్లరు-ఒల్లదు ఒల్లవు ను ఒల్లవు ఒల్లరు ఉ. ఒల్లను-ఒల్లము. ఒల్లమి-ఒల్లక-ఒల్లని. దీనికి వలవఁడిత్యాది వలచున కొల్లఁ బాటని ప్రయోగంబులం గానంబడియెడి.

చువర్ణంబుతోడి దుక్కారంబు తకారం బగు ౧౦౮. *

నిలుతురు వలతురు-అడఁతురు-కొందురు- వింతురు- పెంతురు- పచింతురు-పచింతురు. చేతురు కోతురిత్యాదు లూహనీయంబులని యెఱుంగునది.

పడుజి కొను లాకానాకచో స్వార్థంబులం ననుప్రయుక్తంబులగు. ౧౦౯. *

చొచ్చు - చొరఁబడు. నిలుచు - నిలుచుఁబడు. కూడు-కూడఁబడు. పండు-పండుకొను.

తెంచు ధాతు వగ్వాదుల కనుప్రయుక్తంబగు నగుచో నుత్వంబు వయిని షాసిత కారంబు నకారం బగు ౧౧౦ *

అగుదెంచు - నెగయుదెంచు - పోవుదెంచు అగు- నెగయు-పోవు.

చొచ్చు-పుచ్చు-తోఁచు-నడచు-పఱచు-మొలచు-పీచు-ఇత్యాదులు.

అభ్యాగతి నరుగ్వాదుల కయ్యది యనుప్రయుక్తంబగు నగుచో గువర్ణంబు విభాషను లోపించు. ౧౧౧. *

అరుదెంచు-అరుగుదెంచు-ఏతెంచు-ఏగుదెంచు-చనుదెంచు.

అయ్యది పరం బగునపుడు చువర్ణంబు లోపించు. ౧౧౨. *

చొచ్చు-చొత్తెంచు. పుచ్చు-పుత్తెంచు. తోఁచు-తోఁతెంచు.

అద్దానికి నుత్తు పరం బగునపుడు తే తేరు లగు. ౧౧౩. *

అగుదేఁడు-అగుదేరఁడు-అగుదెమ్ము-అగుదేరుము.

భూతంబున లజీకి లిడంతం బగు నగుధాతు వనుప్రయుక్తం బగు. ౧౧౪ *

వాఁడు రాఁడయ్యెను-వారు రా రయిరి. అది రాదయ్యెను - అవి రావయ్యెను. నీవు రావయితివి-మీరు రారయితిరి. నేను రానయితిని-మేము రామయితిమి

నుజ్యంతం బగు నగుధాతువు క్రియావిశేషణంబుల కనుప్రయుక్తం బగు నుజీకి విభాష నగు ౧౧౫. *

కాను_అనునది నుజ్యంతం బగు నగుధాతువు రూపంబు.

దానికి హ్రస్వంబు విభాష నగు ౧౧౬ *

లెస్సగాను-లెస్సగను - న్యాయ్యముగాను - న్యాయ్యముగను-ఇట సరళంబు నిత్యంబు చూడఁగాను-చూడఁగను-చూడను-ఇట స్వత్వంబు లేదు.

ఉన్నకల నవర్ణకంబులమీఁది తచ్ఛబ్ద పకారంబునకు లోపంబు విభాష నగు. ౧౧౭. *

బాహుళకంబుచే నిట సంధి నిత్యంబు. వండుచున్నవాఁడు-వండుచున్నాఁడు. వండుచున్నవారు - వండుచున్నారు. వండుచున్నవాఁడవు-వండుచున్నాఁడవు. వండుచున్నవారరు - వండుచున్నారరు. వండుచున్నవాఁడను - వండుచున్నాఁడను. వండుచున్నవారము - వండుచున్నారము. ఇట్లు వండఁగలవాఁడు-వండఁగలాఁడు వండినవాఁడు వండినాఁ డిత్యాదు లెఱుంగునది

ధాత్వాదులకు ధాతువు లనుప్రయుక్తంబు లయి విలక్షణార్థాభిధాయకంబు లగు నీయవి శబ్దపల్లవంబులు నాఁబడు. ౧౧౮. *

కూరుచుండు-నిలుచుండు-పరుండు - పన్నుండు-ఆఁగొను-ఈఁగొను-ఈయకొను-ఇయ్యకొను - రక్కొను-త్రెక్కొను-మేకొను - మయికొను-మేలుకొను -మేలుకను-మేలుకాంచు-అలవడు-ఏరుపడు - చొప్పడు-వెలువడు- తలపోయు-వాసపోయు-ఆపోవు-కొంపోవు - కొనిపోవు - విజయంచేయు-కయివ్రాలు-తూపొడుచు-ఇత్యాదులు శబ్దపల్లవంబులు.

చేదర్థయోగంబున లృట్టునకు లిట్టగు. ౧౧౯. *

ఆబుభుక్షీశ్వరుండు వచ్చెనా ఫలించుఁ గార్యముల్. వాఁడు తేపు వచ్చెనేని నీవు కార్యంబు దొరఁకొనుము.

ఆత్మార్థం బభిహితం బగుచోఁ దల్లింగసంఖ్యాభిధాయి వచనంబు ధాతువిశేషణంబుల కగు. ౧౨౦. *

రాముఁడు రావణుం బరిమార్చి సీతయుం దాను సౌమిత్రి సహితంబుగం బుష్పకారూఢుం డయి సాకేతంబున కేతెంచె.

అగతికంబు లగు భ్వాదుల కిందు యోగంబు లేదు. ౧౨౧. *

భూ - సృ - కృ - రేకృ - లోకృ - లోచ - పచి - లప ఇత్యాదులకు గతివిరహితంబు లగు ధాతువుల కీభాషం బ్రయోగంబు లేదు. ప్ర - పరా - అప - సమ్ - అను - అవ - నిస్ - నిర్ - దుస్ - దుర్ - వి - ఆఙ్ - ని - అధి - అపి - అతి - సు - ఉద్ - అభి - ప్రతి - పరి - ఉప - ఊరీప్రభృతులును సాక్షాత్ప్రభృతులును గతిసంజ్ఞాకంబులు; ప్రాదులిరువదిరెండు నుపసర్గంబులునాఁబడు ప్రభవించు - ఆవిర్భవించు - ప్రసరించు - సంస్కరించు - భస్మీకరించు - సాక్షాత్కరించు - అతిరేకించు - ఆలోకించు - ఆలోచించు - ప్రపంచించు - ప్రలపించు - ఇత్యాదు లార్య ప్రయోగంబుల నెఱుంగునది.

వలయ్వాదిక్రియలకుం గర్తయగు భావంబునందు నుజీయగు.౧౨౨. *

వలయ్వాదిక్రియలకుం గర్తృభూతక్రియావృత్తి యగుధాతువునకు నుజీవర్ణకంబగు. వాఁడుచూడవలయు - వారలుచూడఁగావలయు - నీవుచూడవలయు - మీరుచూడవలయు-నేనుజూడవలయు. మేముచూడవలయు - మనముచూడవలయు. వలయును - వలదు - కూడును - కూడదు - చెల్లును - చెల్లదు - తగును - తగదు - ఇత్యాదులు వలయ్వాదులు.

సకర్మకంబునకు స్వరూప ప్రేరణార్థంబులు రెండును గొనుపడ్వను

బంధంబులం దాక్కొక్కటితోడ రెంటితోడం గూడుచో యాటుం గూడ రూపంబు లెనిమిదయ్యె; వానిసారిది నుదాహ

కర్త్రర్థకము

మైత్రుఁడు వంటకమును వండెను.

ఆత్మనేపద కర్త్రర్థకము

మైత్రుఁడు వంటకమును వండుకొనియెను

కర్మార్థకము

మైత్రునిచేత వంటకము వండఁబడియెను.

ఆత్మనేపద కర్మార్థకము

మైత్రునిచేత వంటకము వండుకొనఁబడియెను

ప్రేరణకర్త్రర్థకము.

చైత్రుఁడు మైత్రునిచేత వంటకమును వండించెను

ప్రేరణాత్మనేపద కర్త్రర్థకము.

చైత్రుఁడు మైత్రునిచేత వంటకమును వండించుకొనియె

ప్రేరణ కర్మార్థకము.

చైత్రునిచేత వంటకము వండింపఁబడియెను.

ప్రేరణాత్మనేపద కర్మార్థకము

చైత్రునిచేత మైత్రునిచేత వంటకము వండించుకొనఁబడి

గతిబుద్ధిప్రత్యవసానార్థశబ్దకర్మాకర్మకంబుల కప్రేరణంబు

కర్త యగునది ప్రేరణంబునం గర్మంబగు. ౧౨౩.

పొందు మొదలయినవి గత్యర్థకంబులు. తెలియు మొ

బుద్ధ్యర్థకంబులు. తిను మొదలయినవి ప్రత్యవసానార్థకంబు

చెప్పు - చదువు - మొదలయినవి శబ్దకర్మంబులు. అకర్మకంబ

ద్ధంబులు. మైత్రుండు గ్రామంబుంబొందెను - చైత్రుండు మై

మంబుం బొందించెను. లాతిచో సహితమిక్కార్యంబు గానం

మైత్రుండు పుడమినేలెను - చైత్రుండు మైత్రునిం బుడమి నే

అనభిహితకర్త కొకానొకచో షష్ఠి బహుళంబుగా నగు.

రాముఁడుమిథిలంగనియె - రామునకు మిథిల గనంబడి

నిచే మిథిలగనంబడియెను. మైత్రుండు తత్త్వంబుం దెలిసెను-

మైత్రునకుండ త్త్వంబు దెలిపెను. కన్యాదియోగంబున౦ బ్రయోజ్య కర్తకు షష్ఠి నిత్యంబుగానగు-విశ్వామిత్రుఁడు రామునకు మిథిలం గాని పించెను. కృష్ణుం డర్జునునకు విశ్వరూపంబుం జూపెను

అకర్మకంబున కిప్రేరణంబున౦ దాత్మనేపదకర్మానుబంధంబులు లేమిం జేసి రూపభేదంబు లయిదని యెఱుంగునది

కర్త్రర్థకము.

మైత్రుండు మనియెను

ప్రేరణ కర్త్రర్థకము.

చైత్రుండు మైత్రుని మనిచెను

ప్రేరణాత్మనేపద కర్త్రర్థకము.

చైత్రుండు మైత్రుని మనుచుకొనియె.

ప్రేరణ కర్మార్థకము

చైత్రునిచేత మైత్రుండు మనుపఁబడియె.

ప్రేరణాత్మనేపద కర్మార్థకము.

చైత్రునిచేత మైత్రుండు మనుచుకొనఁబడియె.

రెండియుం బ్రేరణంబుల౦ దంచుగాగమంబు గలిగినచో సకర్మకంబునకుం బండ్రెండును నకర్మకంబునకుం దొమ్మిదియు భేదంబులని యూహించునది.

ఇది క్రియాపరిచ్ఛేదము.

---

## కృదంతపరిచ్ఛేదము.

కృత్తుల కర్థంబులు యథావ్యవహారంబుగ గ్రాహ్యంబులు. ౧.

ధాతువునకు విహితంబగు దుఃఖన్న ప్రత్యయంబుకృత్తునాఁబడు. కృత్తులకు వక్ష్యమాణంబులకు భావ కర్తృ కర్మాద్యర్థంబులు మహాజన వ్యవహారానుసారిగా నెఱుంగునది అఁక - బంధనము మొలక - నవోద్భిదము. ఏలిక - పాలకుఁడు. కోరిక - వాంఛయు వాంఛితంబును. మూఁక - సంఘము. ఆడిక - నింద. ఓడిక - స్రోతస్సు.

ఇటంగ్కృత్కగతపవే ములు పరంబు లగునపుడు క గ చ య వలకు లోపంబగు. ౨. *

కృత్సంబంధులగు కాదులు పరంబులగునపుడు ధాతువునంతంబులగు కగచయవలకు లోపంబగు. మీఁదిలక్ష్యంబులం జూడంబడు.

కవర్ణకం బలుగ్వాదుల కగు. ౩. *

అలుగు - అలుక. ఆఁగు - ఆఁక. ఎఱుఁగు - ఎఱుక. ఇటబిందు లోపంబు. ఇట్లుకొన్నింట గ్రహించునది కడఁగు - కడఁక. కలఁగు-కలఁక. కాఁగు - కాక. తునుఁగు - తునుక. నడచు - నడక. నలఁగు - నలఁక. పోవు -పోక. మడఁగు - మడఁక. మలఁగు - మలఁక. మునుఁగు - మునుక. మూఁగు - మూఁక. మొలచు - మొలక. వచ్చునకు - రాక. వంగు - వంక. వీఁగు - వీఁక. ఇక క వులు పరంబులగునపుడు కనునకు దీర్ఘంబగు- కానుక. కినియు ముదియుల కుత్వంబునగు - కినియు - కినుక. ముదియు- ముదుక. ఇత్యాదు లలుగ్వాదులు.

ఇమివర్ణకంబు కలుగ్వాదుల కగు. ౪. *

కలుగు - కలిమి. ఓరుచు - ఓరిమి. కూరుచు - కూరిమి. నేరుచు- నేరిమి. ప్రేలుచు - ప్రేలిమి. బడియు - బడిమి. బ్రదుకు - బ్రదిమి. బడ్డు- బడ్డిమి తాలు - తాలిమి.

తజ్వర్ణకంబు చేయ్యాదుల కగు. ౫. *

చేయు - చేఁత. అలయు - అలఁత. కూయు - కూఁత. కోయు - కోఁత. గీయు - గీఁత. నేయు - నేఁత. పూయు - పూఁత. పోయు-పోఁత. మూయు - మూఁత. మేయు - మేఁత. మ్రోయు - మ్రోఁత. రోయు - రోఁత. లాయు - లాఁత. వ్రాయు - వ్రాఁత. వ్రేయు - వ్రేఁత.

కువవర్ణకం బడఁగ్వాదుల కగు. ౬. *

అడఁగు - అడఁకువ. ఎఱుఁగు - ఎఱుకువ. కలఁగు - కలఁకువ - నలఁగు - నలఁకువ. పెనఁగు - పెనఁకువ. పొలయు - పొలఁకువ. మఱచు- మఱకువ. మెలఁగు - మెలఁకువ. లోఁగు - లోఁకువ. వేగు - వేకువ.

టవర్ణకం బాడ్వాదుల కగు నగుచో నంతలోపంబగు. ౭. *

ఆడు - ఆట. ఊరు - ఊట. ఊఱడు - ఊఱట. ఏఁకరు - ఏఁకట. ఓడు - ఓట తివురు - తివుట. తేరు - తేట. త్రిమ్మరు - త్రిమ్మట. పండు- పంట పాడు - పాట మండు - మంట. వండు - వంట. వేసఱు - వేసట

అనుప్రయుక్తంబయినయాటశబ్దంబు ప్రాయికంబుగాఁ గ్లీబసమం బగు కోలాటము-పోరాటము-మంద్రాటము. ఇత్యాదులు.

టువర్ణకంబు పడ్వాదుల కగు నగుచో నవి యాద్యక్షర శేషంబు లయి దీర్ఘంబు నొందు ౮. *

పటు-పాటు. చెడు-చేటు. అడుచు-ఆటు. కఱచు-కాటు. పొడు చు-పోటు. వయిచు-వాటు. ఏయు-ఏటు. ఓడు-ఓటు. వ్రేయు-వ్రేటు.

పవర్ణకంబు తిరియ్యాదుల కగు. ౯. *

తిరియు-తిరిపము. కలియున కత్వంబు నగు-కలపము. పొలయు-పొలపము. మురియు-మురిపము. సొలయు-సొలపము. వలియు-వలిపము.

తవర్ణకం బావులించులోనగువాని కగు. ౧౦. *

ఆవులించు-అవులింత. ఇగిలించు-ఇగిలింత. ఓకిలించు-ఓకిలింత. కుళ్ళగించు-కుళ్ళగింత. కుసిలించు-కుసిలింత కొక్కరించు-కొక్కరింత. కొప్పరించు-కొప్పరింత. గిలిగించు-గిలిగింత. ఇత్యాదు లెఱుంగునది.

పువర్ణకంబు మాయ్యాదుల కగు. ౧౧. *

మాయు-మాపు. మేయు-మేపు. అడుచు-అడుపు. ఇంచు-ఇంపు. ఏఁచు-ఏఁపు ఏచు-ఏపు. కను-కానుపు. కాచు-కాపు. చూచు-చూపు. తలఁచు-తలఁపు. తోఁచు-తోఁపు. త్రేఁచు-త్రేఁపు. త్రోచు-త్రోపు పూఁచు-పూఁపు. పెనుచు-పెనుపు. పొలుచు-పొలుపు. ప్రోచు-ప్రోపు. మెచ్చు-మెప్పు. మోచు-మోపు. వలచు-వలపు. వాచు-వాపు. ఇత్యాదులు మాయ్యాదులు.

ఇక వర్ణకం బంజ్యాదుల కగు. ౧౨. *

అంజు-అంజిక. అమరు-అమరిక. అరయు-అరయిక. అలయు-అలయిక. ఆడు-ఆడిక. ఓడు-ఓడిక ఓపు-ఓపిక. కను-కానిక. కూడు-కూడిక. కోరు-కోరిక. పొందు-పొందిక. పోలు-పోలిక. తూను తూఁగున కగు-తూనిక. ఇత్యాదు లంజ్యాదులు.

అప్పాదులకు నజ యగు. ౧౩. *

అప్పు-అప్పన. ఉజ్జ-ఉజ్జన ఒప్పు-ఒప్పన. గట్టు-గట్టన-గడ - గడన,

దట్టు-దట్టన. దీవ-దీవన. పాటు-పాటన. మన్న-మన్నన. వీచు-వీవన.

బడి యేల్వాదుల కగు. ౧౪. *

ఏలుబడి-కట్టుబడి-కనుబడి-కొనుబడి-గిట్టుబడి - చెల్లుబడి - చేరుబడి-తగులుబడి-తీఱుబడి-పెట్టుబడి - పోబడి-మ్రొక్కుబడి - వచ్చుబడి-సాగుబడి.

గడచేర్వాదుల కగు. ౧౫. *

చేరుగడ - తిరుగడ - తీఱుగడ - తేఱుగడ - త్రేగడ - మనుగడ - విడుగడ - వీడుగడ.

ఇకి కోర్వాదుల కగు. ౧౬. *

కోరికి - పూనికి - పోలికి - మనికి-వినికి - చూడు చూచుననగు-చూడికి.

వు వర్ణకంబు మన్వాదుల కగు. ౧౭. *

మను - మనువు. కాచు-కావు. కొలుచు-కొలువు. చచ్చు-చావు. తడయు-తడవు. నిలుచు - నిలువు. నొచ్చు-నోవు. పూచు - పూవు. ప్రుచ్చు - ప్రువ్వు.

అ వర్ణకంబు గీఱ్వాదుల కగు. ౧౮. *

గీఱ - ఊద - ఎంః - కాయు -చదియ - తునియ-పరియ - పాయ-పిడుచ-మీాట-ముడియు-వదర-వ్రయ్య.

అక వర్ణకంబు మాఱ్వాదుల కగు. ౧౯. *

మాఱు - మాఱకము. అమ్ము-అమ్మకము. అంపు - అంపకము. పంచు - పంపు - పంపకము వండుడకారంబు టకారం బగు-వంటకము. త్రోము - తోమకము. అద్దు - అద్దకము

డువర్ణకం బాఱ్వాదుల కగు నగునపుడు పకారంబు చయులకగు ౨౦. *

ఆఱు - ఆఱుడు. అమ్ము-అమ్ముడు. అల్లు-అల్లుడు. ఎక్కు-ఎక్కుడు. క్రుమ్ము - క్రుమ్ముడు. చోపు - చోపుడు. త్రొక్కు - త్రొక్కుడు. త్రోచు - త్రోపుడు. దంచు-దంపుడు. దాఁచు - దాఁపుడు. దిగు - దిగుడు. దోఁచు - దోఁపుడు. పెంచు - పెంపుడు - ప్రేఁపుడు. ప్రాఁకు - ప్రాఁకుడు. మాయు-మాపుడు. రాచు-రాపుడు. ఇత్యాదులు.

ఉవర్ణకం బదుక్వాదుల కగు. ౨౧. *

అడుకు-అంటు-ఒప్పు-ఒఱుగు ఒసఁగు.

వడిప్రభృతు లిట్లెఱుంగునది. ౨౨. *

వడి; కొలువడి - గెలువడి - నడవడి. వ్యతిరేకంబున లేవడి. వి; తనివి - తెలివి - విరివి. అవు; తగవు - నగవు - ఉఱవు. ఇ, చేయి - వ్రాయి. కలి, కనుకలి - వినుకలి. ఇత్యాదులు మహాజనవ్యవహారంబుల నెఱుంగునది.

ఇది కృదంతపరిచ్ఛేదము.

---

## ప్రకీర్ణకపరిచ్ఛేదము.

పదాద్యంబులు ఋ ౠ వర్ణంబులు ర ల తుల్యంబులు. ౧. *

అతఁడు ఋషి - ఇట సంధిలేదు. ఆఋషి - ఇట యడాగమము లేదు. వచ్చెఋషి - వచ్చెఁ ఋషి - వచ్చెనుఋషి ఇట ద్రుతమునకు లోప సంశ్లేష స్వత్వములు.

ఆచ్ఛికపదంబులం దుత్తమంబు లగు రు లు ఌ ల ముందటియేత్వంబు
నకు హ్రస్వంబు విభాష నగు. ౨. *

నల్లేరు - నల్లెరు - పల్లేరు - పల్లెరు - పెన్నేరు - పెన్నెరు - మానేరు - మానెరు - ఆడేలు - ఆడెలు - కుందేలు - కుందెలు - తోఁడేలు - తోఁడెలు - నాఁగేలు - నాఁగెలు - నేరేడు - నేరెడు - మారేడు - మారెడు - పూరేడు - పూరెడు - తంగేడు - తంగెడు.

ఊయేల పయ్యెద తాయెతులం ద్రిక్కనామంబులందు యాకుం దాలవ్య
వక్రయోగంబు లేదు. 3. *

స్పష్టము.

ఊయెలయూయాలలు చాఁపుల నొండొంటికిం గుఱుచ యొండె నగు. ౪*

ఉయేల - ఊయెల - ఊయేల, ఉయాల. ఊయల - ఊయాల. వక్ష్యమాణంబు యద్విత్వంబు - ఉయ్యేల-ఉయ్యెల-ఉయ్యాల-ఉయ్యల.

పయ్యెద పయ్యద. ౫. *

ఊయేలాదులం దొలియచ్చుమీఁది హల్లునకు ద్విర్వచనం
బొండెనగు ౬. *

ఉయ్యేల-ఊయేల. ఊయేల - ఊయెల - ఊయాల - ఊయల. ఆయె - ఏలిదము - ఓయ - ఓయారము - కోపు (ధనురగ్రము) జాజర- తీనియ - తీయము - తేప (ప్లవము) తేమ - తోయలి - దీవియ - నూవు - నోవి - నోవు - పూవు - సేయి - మోక (అంకురము) మోటిక - మోవు - పీయము - ఇత్యాదు లూయేలాదులు.

అకారంబుక్రింది అకారంబునకుం దుదిఱనలల క్రిందిఱనలలకు లోపంబు
బహుళంబుగ నగు. ౭. *

అఱ్ఱు - అఱు. గొఱ్ఱియ- గొఱియ. కన్ను- కను. నన్ను - నను. పల్లు - పలు. విల్లు - విలు.

అక్కటాదులజడ్డకు లోపంబు విభాషనగు ౮. *

అకట - అక్కట. అక్కట - అట్టిక - అట్టుక - అట్టె- అయ్యో- అయ్యారె - అవ్వారి - ఇట్టిక- ఉప్పసము- ఉమ్మి - ఎక్కసక్కియము- ఎక్కసెక్కియము - ఎక్కిరింత - ఎడ్డె - ఎన్నిక - ఎమ్ముక - కజ్జాయము- కట్టా - కట్టిక - కప్పురము - కమ్మటము - కమ్మతము - కువ్వాడము- కొట్టిక - కొమ్మ - కొయ్యగూర - గయ్యాళము - గిజ్జగాఁడు - గుజ్జరాతి - చిట్టి - చిన్న - చిమ్మట - చెన్నఁటి- చెప్పము- చెప్పఁడు- చెమ్మట- చెల్లియలు - జవ్వాజి - జాబిల్లి - తమ్మటము- తమ్మలము - తల్లి - తుమ్మికి - తువ్వర - తెల్ల - దవ్వు - దివ్వియ -నవ్వు- నిద్దుర -నివ్వరి - నివ్వాళి- నువ్వు- నెట్టిక - నెమ్మలి - పవ్వళించు - పిన్న - పుల్లియ - పువ్వు - పెద్ద - పొట్టి- ప్రాకెన్న - ప్రెగ్గడ - బెగ్గడు - బొమ్మ - బొమ్మికము -బొమ్మిడికము - బొమ్మిడీకము - మజ్జ - మత్తాబు - మల్లారము - ముక్కు - ముద్దియ - మెట్టిక - మొక్కరము- మొగ్గరము- మొల్లాము-వడ్డి-లొట్టిపిట్ట- వట్టి-వయ్యాళి- సన్నియ-సవ్వడి-సిప్పింగి-అట్టు-ఇట్టు-ఎట్టు-అప్పుడు-ఇప్పుడు-ఎప్పుడు-అన్ని-ఇన్ని ఎన్ని-కొన్ని-మమ్ము-మిమ్ము -తమ్ము-అమ్మ-అక్క అవ్వ అయ్య-అప్ప-అచ్చోటు-ఇచ్చోటు-ఎచ్చోటు-అచ్చటు-ఇచ్చటు - ఎచ్చటు-ఇత్యాదు లక్కటాదులు.

జడ్డకారంబుతోఁ బదాదిస్వరంబుగూడుచో జడ్డకు లోపంబు లేదు. ౯. *

అప్రత్తె - కన్నదరె - నన్నడిగె - పల్లొత్తె-విల్లందె.

హాదులయు నీలుఁగు లోనగువాని తొలి హల్లునకు లోపంబు బహుళంబుగ నగు. ౧౦. *

హాషపము_అషపము-హారిదళము - అరిదళము. హాలఁది - అలఁది. నీలుఁగు_ఈలుఁగు. నీలుఁగు - నెగయు - పొందు - పొనరు. పూను పొదవుల కాదిలోపంబాకండు వచియించె నది యవిచారమూలకంబు.

ఆరాటాదులం బ్రథమేతరదీర్ఘంబునకు హ్రస్వంబు విభాషనగు. ౧౧. *

ఆరాటము - ఆరటము. ఆరాటము - కక్కూఱితి - కేళాకూళి - కొమారుఁడు - కొమాఱితె - గంబూరము - పెండారము - బంగారము - బేహారము - వీటతాటము - సంతోసము.

ఓయారాదులం దొలిదీర్ఘంబునకు హ్రస్వంబు విభాష నగు. ౧౨. *

ఓయారము - ఒయారము. ఓయారము-కేళాకూళి-కోలె_గూడారము - గోరువంకపక్షి - జోహారు - నీలుఁగు - పేఁడ - బేహారము - దీర్ఘమధ్యంబు - మాఱు - మూఁగు - మోఱకు - వీట తాటము - వీడియము. ఇత్యాదులు.

అడంగ్వాదుల డాకు ణకారంబు విభాషనగు. ౧౩. *

అడఁగు అణఁగు. అడఁగు_కడఁగు-చిల్లాడము_తడగము-నాఁడెము-పోఁడి-మిడుఁగు-వడఁకు-మిడుఁగురు-ఇత్యాదులడంగ్వాదులు.

దక్కులోనగువాని దాకు డకారంబు విభాషనగు. ౧౪. *

దక్కు-డక్కు. దక్కు-దగ్గఱు-దాఁగు-దాకలి-దిగు-దిగ్గియ_దూయు-డెందము-డెప్పరము-డెప్పు-దొంగ-దొప్ప-ఇత్యాదులు.

ఏతాదులకు ముపర్ణకంబు పరంబగునపుడు దీర్ఘంబు విభాషనగు. ౧౫.*

ఏతము - ఏతాము - ఏతము - కళ్లము - గాలము - గుడ్డము - గోణము - గోతము - జాజము - జుంజము - జోతము - తణగము - బొండ్లము - మండపము - లాతము, వీణము. ఇత్యాదులు.

పదాంతంబుల లయి యసంయుక్తంబు లయిన నులురుల యుత్వంబునకు
లోపంబు బహుళంబుగ నగు. ౧౬. *

ఇందు నురుల కుత్వలోపంబు ప్రాయికంబుగ హల్వరకంబులకుఁ జూపట్టెడు. మ్రాన్పడె - మినువడె - మిన్వడె - వత్తురువారు-వత్తుర్వారు-కారుకొనియె-కార్కొనియె-రాములు - రాముల్-వనములు - వనముల్.

ఆచ్ఛికంబులం బదమధ్యంబుల న ల డ ర ల యుత్వంబునకు లోపంబు
బహుళంబుగ నగు. ౧౭. *

కినుక - కిన్క. కానుక - కాన్క. చిలుక - చిల్క. కాలువ - కాల్వ. అడుగు - అడ్గు. కడుపు - కడ్పు. పెరుగు - పెర్గు. కూరుకు - కూర్కు.

లాఁతియచ్చునకు సహిత మొకానొకచో నుడినడుమ లోపంబు గానం
బడియెడి. ౧౮. *

కలికి - కల్కి- ములికి-ముల్కి- బుడిపి - బుడ్పి- పొలఁతి - పొల్తి.

అబ్బురాదులం దుత్వంబునకు లోపంబు విభాష నగు. ౧౯. *

అబ్బురము - అబ్రము. అబ్బురము- కప్పురము- అప్పుడు- ఇప్పుడు- ఎప్పుడు - చప్పుడు - నెత్తురు. ఇత్యాదులు.

చుక్కరక రువర్ణంబునకు ముందటి దువర్ణంబు నుత్వంబునకు లోపంబు
విభాష నగు నగుచోఁ దత్పూర్వంబు గురువుగాదు. ౨౦. *

అదురుచు-అద్రుచు. ఎదురుచు-ఎద్రుచు. పదురుచు-పద్రుచు

జాదాదుల దాకు జకారంబు విభాష నగు. ౨౧. *

జాదము. జాజము. అవుదు - జవాది - జాది - జాదు - విరవాది.

నిందయం దామ్రేడితంబు నాద్యక్షరములకు హ్రస్వ దీర్ఘంబులకు
గిగీ లగు. ౨౨. *

కుంభకర్ణుఁడు-గింభకర్ణుఁడు. రావణుఁడు-గీవణుఁడు.

పాదంబునం బ్రథమద్వితీయాక్షరములు వళిప్రాసంబులు
నాఁబడు. ౨౩. *

యవలలు లఘ్వలఘువులు మైత్రిం బొరయు
రేఫంబులు పొరయవు. ౨౪. *

రేఫంబులు లఘ్వలఘువులుం దక్కంగలవిశేషంబులు నార్యవ్యవ
హారంబులఁ దెలియుట శ్రేయంబు. ౨౫. *

ఇది ప్రకీర్ణక పరిచ్ఛేదము.

---

శ్లో. శ్రీస్తనాఞ్చిత కస్తూరీ పఙ్కసంకలితోరసే,
పఙ్కజాలయా నాథాయ వేంకటేశాయ మఙ్గళమ్.

బాలవ్యాకరణము సంపూర్ణము.

చెన్నపురి: వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'ఆదిసరస్వతీనిలయముద్రాక్షరశాలయందు
ముద్రితము.—1917.

క. మును మదుపజ్ఞంబగుచుం
దనరినవ్యాకృతిని సూత్రతతి యొకకొంతం
దెనిఁగించి యిది ఘటించితి
ననయము బాలావబోధమగుభంగిఁ దగన్.

క. తెనుఁగునకు శబ్దలక్షణ
మనయం బరయంగ వేడ్కనందినవారల్
తనరఁగ నీవ్యాకరణం
బున మూలంబయినకృతిని బోలఁగనఁదగున్.